



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 205 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు మంగళవారం 1 ఏప్రిల్ 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 205 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE TUE 1 APRIL 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada, Visakhapatnam, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur





## తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా
# రంజాన్ వేడుకలు

హైదరాబాద్ పెన్ పవర్: రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.. నెల రోజుల రంజాన్ ఉపవాసాలు సోమవారం ముగియడంతో రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు పలు రాష్ట్రాల్లో ముస్లింలు 'రంజాన్' పండగను ఘనంగా చేసుకున్నారు. పలు చోట్ల నాయకులు హాజరై ప్రార్థనలు చేశారు. రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. చార్మినార్, మక్కా మసీదు, మీరాలం ఈద్గాతోపాటు రాష్ట్రంలోని మసీదులు, దర్గాల్లో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దీంతో అధ్యాత్మిక వాతావరణం వెల్లవిరిసింది. ఈ సందర్భంగా మసీదుల వద్దకు వెళ్లి ప్రార్థనలు చేశారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు చెప్పుకున్నారు.

# ఇదేనా సనాతన ధర్మం?... దేవుడు అన్నీ గమనిస్తున్నాడు

- తిరుమల శ్రీవారికి నిద్ర కరవు అంటూ ఓ పత్రికలో కథనం
- సామాన్య భక్తులకు దర్శనాలు తగ్గించి... బ్రేక్ దర్శనాలు పెంచారన్న రోజా
- సిఫారసు లేఖలకు ప్రాధాన్యత ఇచ్చి డబ్బున్న వారికే అవకాశం కల్పిస్తున్నారని విమర్శలు



పెన్ పవర్ డెస్క్:కూటమి ప్రభుత్వంపై మాజీ మంత్రి రోజా మరోసారి ధ్వజమెత్తారు. కూట మి ప్రభుత్వంలో మనుషులకే కాదు... చివరికి ఆ దేవదేవుడికి కూడా నిద్ర లేకుండా పోతోందని పేర్కొన్నారు. జగనన్న పాలనలో తిరుమలలో రోజుకు లక్ష మందికి పైగా భక్తులకు దర్శన భాగ్యం ఉండేదని, కానీ ఇప్పుడు స్వామికి నిద్ర లేకుండా చేస్తూ, భక్తుల సంఖ్యను తగ్గిస్తున్నారని విమర్శించారు. దర్శనాల సంఖ్యను 60 వేల వరకు పరిమితం చేస్తూ... రోజుకు 7 వేల నుంచి 10 వేల బ్రేక్ దర్శనాలకు ప్రాధాన్యత ఇస్తున్నారంటూ టీటీడీని తప్పుబట్టారు. దీంతో సామాన్య భక్తులకు స్వామి దర్శనం మరింత దూరమవుతోందని రోజా ఆవేదన వ్యక్తం చేశారు. సిఫారసు లేఖలకు ప్రాధాన్యత ఇచ్చి, డబ్బు ఉన్న వారికే దర్శన అవకాశం కల్పిస్తున్నారని... ఇదేనా కూటమి, పవన్ కల్యాణ్, బీజేపీ సనాతన ధర్మం? ఇదేనా చంద్రబాబు గారి నమూనా ప్రక్షాళన? అంటూ మండిపడ్డారు. భగవంతుడు అన్నీ గమనిస్తున్నాడు అంటూ రోజా ట్వీట్ చేశారు. 'ఏడుకొండల స్వామికి కునుకు కరవు' అంటూ ఓ పత్రికలో వచ్చిన కథనాన్ని కూడా రోజా పంచుకున్నారు.

## రాష్ట్రంలో రెండే రెండు బంగారు కుటుంబాలు ఉన్నాయి

- చంద్రబాబు ఎంత సంపద సృష్టించారో చెప్పాలన్న అంబటి
- పీ4 పేరుతో అందరినీ ఏప్రిల్ ఫూల్ చేశారని వ్యాఖ్య
- రాష్ట్రంలో చంద్రబాబు, పవన్ కుటుంబాలే బంగారు కుటుంబాలని విమర్శ



పెన్ పవర్ డెస్క్:ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు మరోసారి విమర్శలు గుప్పించారు. సంపద సృష్టిస్తామని చంద్రబాబు చెప్పారని... ఈ తొమ్మిది నెలల పాలనలో ఎంత సంపద సృష్టించారో చెప్పాలని అన్నారు. వైసీపీ ప్రభుత్వ పాలనలోని పథకాలకు కూడా పాతర వేశారని మండిపడ్డారు. పీ4 పేరుతో

వివరాలు 2లో..

## ఈసారి కడపలో మహానాడు...
# మే నెలలో టీడీపీ పండుగ

- ఉత్తమ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్
- కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తామని హామీ
- భిన్నాభిప్రాయాలు ఉన్నా అందరూ కలసికట్టుగా ముందుకుసాగాలని సూచన
- జూన్ నుంచి పార్టీ సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపు
- 3సార్లు ఉత్తమ కార్యకర్త అవార్డు అందుకున్న ఆదిరెడ్డికి ప్రత్యేక అభినందన




పెన్ పవర్ డెస్క్:యలమంచిలి నియోజకవర్గం అచ్యుతాపురం లో జరిగిన ఉత్తమ కార్యకర్తల సమావేశంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యద ర్శి, రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలపై జూన్ నుంచి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించా లని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పెన్షన్లు, అన్నక్యాంటీన్, స్టీల్ సిటీ, ఎన్టీపీసీ, బల్క్ డ్రగ్ పార్కు వంటి విజయగాథలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. చేసిన పనులు చెప్పుకోకపోతే ప్రత్యర్థులు చెప్పే అబద్ధాలు జనంలోకి వెళతాయని, ఈ విషయంలో పార్టీ కేడర్ అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... ఇటీవల నేను డిల్లీలో ఒక ఫంక్షన్ కు వెళ్లాను. అక్కడ మన సభ్యత్వం గురించే చర్చ జరుగుతోంది. మేం 5 లక్షలు కూడా చేయలేకపోతున్నాం, మీరు కోటి సభ్యత్వాలు ఎలా చేశారని అడిగారు. ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు హయాం నుంచి సభ్యత్వం మనకు ఒక ఎమోషన్. యలమంచిలి నియోజకవర్గంలో 41 వేల సభ్యత్వాలు నమోదు చేసినందుకు అభినందనలు. యువగళం పాదయాత్రలో కష్టపడిన కార్యకర్తలను గుర్తించాలని ఇక్కడ కార్యకర్తలు నాకు చెప్పారు. బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ, సోషల్ మీడియా, సభ్యత్వ నమోదులో మెరుగైన పనితీరు కనబర్చిన వారి వివరాలను ఆన్ లైన్ లో పెట్టా. ఎవరు పనిచేస్తున్నారో తెలుసుకునేందుకు ఈ విధానం అమలుచేస్తున్నాం. టీడీపీలో కష్టపడిన కార్యకర్తలకే నామినేటెడ్

వివరాలు 2లో..

### ఎయిర్ అంబులెన్సులో హుటాహుటిన కొడాలి నాని ముంబైకి తరలింపు...
## వెంట ముగ్గురు వైద్యులు

- ఈ నెల 26న గుండెపోటుకు గురైన కొడాలి నాని
- కొడాలి నానికి మూసుకుపోయిన మూడు వాల్వ్స్
- క్రిటికల్ సర్జరీ చేయాలన్న ఏఐజీ ఆసుపత్రి వైద్యులు



పెన్ పవర్ డెస్క్:వైసీపీ నేత, మాజీ మంత్రి కొడాలి నాని ఆరోగ్య పరిస్థితి కొంత విషమంగానే ఉన్నట్టు ప్రస్తుత పరిస్థితులను చూస్తుంటే అర్థమవుతుంది. ఈ నెల 26న కొడాలి నాని హైదరాబాద్ లోని నివాసంలో గుండెపోటుకు గురయ్యారు. కుటుంబ సభ్యులు ఆయనను హుటాహుటిన

వివరాలు 2లో..

## హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై టోల్ ఛార్జీలు పెంపు




- నేటి నుంచి అమల్లోకి రానున్న పెరిగిన ఛార్జీలు
- కిలోమీటరుకు 10 పైసల నుంచి 70 పైసల వరకు పెంపు
- ఓఆర్ఆర్‌పై టోల్ వసూలు చేస్తోన్న ఐఆర్బీ ఇన్ఫ్రా

పెన్ పవర్ డెస్క్:హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై టోల్ ఛార్జీలు పెరగనున్నాయి. వివిధ వాహనాలకు కిలోమీట రుకు 10 పైసల నుంచి 70 పైసల వరకు ఛార్జీలు పెరిగాయి.

వివరాలు 2లో..

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన చంద్రబాబు, పవన్, జగన్



- రంజాన్ పర్వదినం
- భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకను నిర్వహించుకుంటున్న ముస్లిం సోదరులు
- ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపిన నేతలు

పెన్ పవర్ డెస్క్: రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు ప్రజాప్రతినిధులు, నేతలు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 'ఎక్స్' వేదికగా ముస్లిం సోదరులకు

వివరాలు 2లో..

# ప్రధాని మోదీకి ప్రైవేట్ కార్యదర్శిగా నిధి తివారీ

- 2014 బ్యాచ్ ఐఎఫ్ఎస్ అధికారి నిధి తివారీ
- సిబ్బంది మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు
- ప్రస్తుతం పీఎంఓలో డిప్యూటీ సెక్రటరీగా విధులు



పెన్ పవర్ డెస్క్: ప్రధాని నరేంద్ర మోదీకి ప్రైవేట్ కార్యదర్శిగా ఇండియన్ ఫారెన్ సర్వీస్ (ఐఎఫ్ఎస్) అధికారి నిధి తివారీని నియమిస్తూ సిబ్బంది మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. 2014 బ్యాచ్ ఐఎఫ్ఎస్ అధికారి

వివరాలు 2లో..

## రోజా విమర్శలకు కౌంటర్ ఇచ్చిన
# మంత్రి వాసంశెట్టి సుభాష్

- తిరుమలలో డబ్బున్న వాళ్లకే ప్రాధాన్యత ఇస్తున్నారన్న రోజా
- గతంలో సిఫారసు లేఖపై 100 మందికి దర్శనం చేయించిన ఘనత మీదే అంటూ వాసంశెట్టి రిప్లయ్
- మీరు నీతులు చెప్పడం విడ్డూరంగా ఉందని విమర్శలు



పెన్ పవర్ డెస్క్:తిరుమలలో సామాన్య భక్తుల దర్శనాలను తగ్గించి బ్రేక్ దర్శనాల సంఖ్యను పెంచారని, ఇదేనా సనాతన ధర్మం? అంటూ మాజీ మంత్రి, వైసీపీ నేత రోజా విమర్శనాస్త్రాలు సంధించిన సంగతి తెలిసిందే. డబ్బున్న వాళ్లకే ప్రాధాన్యత ఇస్తున్నారంటూ

వివరాలు 2లో..

## సీఎం చంద్రబాబు ఆలోచనలు అద్భుతం..



- చంద్రబాబును ప్రశంసిస్తూ ఆనంద్ మహీంద్రా సోషల్ మీడియా పోస్ట్
- అరకు కాఫీ కేఫ్‌లు విస్తరిస్తున్న తీరును చూసి చంద్రబాబు సంతోషిస్తారని వ్యాఖ్య
- పారిస్‌లో అరకు కాఫీ స్టాల్ పై కూడా వ్యాపారవేత్త ట్వీట్

పెన్ పవర్ డెస్క్:ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై ప్ర ముఖ వ్యాపారవేత్త ఆనంద్ మహీంద్రా ప్రశంసల జల్లు కురిపించారు. ఆయన ఆలోచనలు అద్భు తంగా ఉంటాయని సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేశారు.

వివరాలు 2లో..



# ఆఫ్ షోర్ మైనింగ్ టెండర్లు రద్దు చేయండి
## ప్రధాని మోదీకి రాహుల్ గాంధీ లేఖ

- ఆఫ్ షోర్ మైనింగ్ టెండర్లపై రాహుల్ స్పందన
- సముద్ర జీవులకు ముప్పు వాటిల్లుతుందని ఆందోళన
- పర్యావరణ ప్రభావాలను అంచనా వేయకుండా అనుమతులు ఎలా ఇస్తారని విమర్శలు

పెన్ పవర్ డెస్క్: కేరళ, గుజరాత్, అండమాన్ నికోబార్ దీవుల సముద్ర తీరాల్లో (ఆఫ్ షోర్ మైనింగ్) తవ్వకాలకు అనుమతిస్తూ జారీ చేసిన టెండర్లను రద్దు చేయాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాశారు. ఆఫ్ షోర్ మైనింగ్ వల్ల సముద్ర జీవులకు ముప్పు వాటిల్లుతుందని ఆయన ఆందోళన

వివరాలు 2లో..

ఎడిటర్ వ్యూ

# హిందుత్వ భావజాల విస్తరణే ప్రధాన లక్ష్యం

ఆర్ఎస్ఎస్ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్. ఇప్పుడు తెలంగాణలో విస్తరించడమే టార్గెట్ గా పెట్టుకుంది. ప్రతి గ్రామంలో శాఖ ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. సంఘ్ ఏర్పడి వందేళ్లు పూర్తవుతున్న సందర్భంగా సరికొత్త లక్ష్యాలను నిర్దేశించుకున్నారు. ఇటీవలే బెంగళూరులో జరిగిన అఖిల భారతీయ ప్రతినిధి సభలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి దాకా ఏం చేయబోతున్నారు? ఎలా విస్తరణకు ప్లాన్ చేశారన్నది ఇంట్రెస్టింగ్ గా మారింది. 1925 సెప్టెంబర్ 27న నాగ్ పూర్ లో ఏర్పాటైంది. ఈ సెప్టెంబర్ 27 వస్తే వందేళ్లు. అంటే శతాబ్ది ఉత్సవాలు ఓ రేంజ్ లో ఉండేలా ప్లాన్ ప్రిపేర్ చేసింది. అంతే కాదు.. విస్తరణ కూడా ఎవరూ ఊహించని వేగంతో చేయాలనుకుంటోంది. కశ్మీర్ నుంచి కన్యాకుమారి దాకా ఈ మాస్టర్ ప్లాన్ అమలు చేయబోతోంది. ఇప్పుడు రాబోయే విజయదశమి రోజున చరిత్ర తిరగరాయాలని ఆర్ఎస్ఎస్ అనుకుంటోంది. తమిళనాడు మొదలుకుని కశ్మీర్ దాకా పథసంచలన్, శోభాయాత్రలు, ఘోష్ ఇవన్నీ చేయబోతున్నారు. ఈ ఏడాది దసరా నుంచి 2026 దసరా మధ్యలో శతాబ్ది వేడుకల కోసం సంఘ్ వేసుకున్న ప్లాన్ ఓ రేంజ్‌లో ఉంది. 1925లో సంఘ్ ప్రారంభమైనప్పటి నుంచీ చాలా సమస్యలు, సవాళ్లను ఎదుర్కొంది. దేశవ్యాప్తంగా మొత్తం 51,570 స్థలాల్లో ఖీూ రోజువారీ శాఖలు 83,129 నడిచేదాకా వెళ్లాయి. నాలుగైదేళ్లుగా శాఖలు, పాల్గొంటున్నవారి సంఖ్య దేశవ్యాప్తంగా పెరిగినట్లు సంఘ్ అంటోంది. గతేడాదితో పోల్చితే 10 వేలకు పైగా కొత్త శాఖలు ప్రారంభమయ్యాయన్నారు తెలంగాణ ప్రాంత కార్యదర్శి కాచం రమేశ్. వీటితో పాటు 32,147 వీక్లీ శాఖలు, 12,091 నెలవారీ శాఖలు నడుస్తున్నాయని, మొత్తంగా అన్నీ కలిపి 1,27,367 శాఖాపరమైన కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. గ్రామీణ లేదా పట్టణ ప్రాంతాలలో 10 వేల జనాభా ఉన్న ప్రాంతాన్ని ఒక యూనిట్‌గా పరిగణిస్తారు. ఆ లెక్కన శాఖలకు ప్లాన్ చేస్తున్నారు. వీటితో పాటే స్లమ్స్‌లో సేవాబస్తీల పేరిట సంఘ్ విస్తరణ ప్రయత్నం చేసుకుంటున్నారు. అంటే హిందూ సొసైటీలో ఏ వర్గాన్ని కూడా పక్కన పెట్టకుండా అందరినీ కవర్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. గతేడాది తెలంగాణలో విజయదశమి వేడుకల సందర్భంగా 161 ప్రదేశాలలో జరిగిన రూట్ మార్చ్‌లలో 50 వేల మందికి పైగా స్వయంసేవకులు పాల్గొన్నారు. ఇందులో 28 వేల మందికి పైగా స్వయం సేవక్స్ సంఘ యూనిఫామ్‌లో పాల్గొన్నారని తెలంగాణ ఆర్ఎస్ఎస్ శాఖ అంటోంది. ఈ సెప్టెంబర్ వస్తే ఆర్ఎస్ఎస్ ఏర్పడి వందేళ్లు అవుతుంది. మరి ఈ వందేళ్లలో సంఘ్ ఏం చేసింది? నేడు దేశంలో 1 కోటి మందికి పైగా స్వయంసేవకులు ఉన్నారని చెబుతున్న సంఘ్ పెద్దలు ఎలాంటి ఫ్యూచర్ టార్గెట్స్ పెట్టుకున్నారు. ప్రస్తుతం దేశంలో ఉన్న సామాజిక సమస్యలపై సంఘ్ ప్లాన్స్ ఎలా ఉన్నాయి? తమ అనుబంధ సంస్థలకు పొలిటికల్ ప్లాట్ ఫామ్ గా ఆరెస్సెస్ శాఖలు ఉపయోగపడుతున్నాయారాజకీయ పార్టీలతో పోలిస్తే ఆర్ఎస్ఎస్ ప్రణాళిక భిన్నంగా ఉంటుంది. హిందుత్వ భావజాల విస్తరణే ప్రధాన లక్ష్యం అయినా సామాజిక అంశాలపై స్పందించడం ద్వారా ప్రజల్లోకి వెళ్లడం సంఘ్ స్పెషాలిటీ. ఈ విషయంలో మరింత పదును పెట్టడం ద్వారా తెలంగాణ పల్లెల్లో జెండా ఎగరేయాలనేది ఆర్ఎస్ఎస్ తాజా ఆలోచన. కేవలం సంఘ్ భావజాల వ్యాప్తే కాదు.. ఇంకొన్ని లక్ష్యాలు కూడా ఇప్పటికే వారు పెట్టుకున్నారు. సామాజిక అంశాలైన ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం, మొక్కల పెంపకం, జల సంరక్షణ కార్యక్రమాలు చేపట్టడం, కులాల మధ్య అంతరాల వల్ల హిందుత్వ భావజాలానికి ఇబ్బందిగా మారిందన్న ఉద్దేశంతో ఈ విషయంలో కూడా ఫోకస్ పెంచుతున్నారు. అంతే కాదు.. గ్రామ వికాస కార్యక్రమాల పేరుతో మద్యపానం తగ్గించడం, అక్షరాస్యత పెంపు, మహిళలను గౌరవించడం, వారికి ఆపద వస్తే రక్షణగా నిలబడడం, వలసల నివారణ, సేంద్రియ వ్యవసాయం, గోసంపద వృద్ధి, కుటుంబాల్లో మనస్పర్ధలు తగ్గించేలా, వృద్ధులను ఆదరించేలా, పాశ్చాత్య సంస్కృతిపై ఆకర్షణ తగ్గించేలా చేయడం, సోషల్ మీడియా అనర్థాలపైనా కార్యక్రమాల నిర్వహణ ప్రధాన లక్ష్యంగా ఉంది. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా 5 అంశాలపై యూత్ కు ట్రైనింగ్ ఇవ్వాలనుకుంటున్నారు. అందులో సామాజిక సామరస్యం, కుటుంబం, పూర్వీకులు కుల దేవత గురించి స్మరించుకోవడం, పర్యావరణ పరిరక్షణ, మాతృభాషలో మాట్లాడటం, భారతీయ సాంప్రదాయ దుస్తులు వేసుకోవడం, సంస్కృతిని కాపాడడం, ప్రజల బాధ్యతల గురించి తెలిపేలా శిక్షణ ఉండబోతోంది. సంఘ్ వందేళ్ల ఆవిర్భావ వేడుకల్లో భాగంగా ఖీూ ఆలోచనలు, భావాలను సమాజం వద్దకు తీసుకెళ్లేలా వచ్చే నవంబర్–డిసెంబర్–జనవరి నెలల్లో దేశంలో ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి వెళ్లడానికి జన సంపర్క అభియాన్ కార్యక్రమం జరగబోతోంది. ఇందులో హిందూ సంస్థలకు భాగస్వామ్యం కల్పించి హిందుత్వాన్ని, ధర్మాన్ని సమాజంలోకి తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తామంటున్నారు సంఘ్ పెద్దలు. గతేడాది సర్ సంఘచాలక్ మోహన్ భగవత్.. సంఘ్ కార్యకలాపాల విస్తరణ, ఏకీకరణ కోసం 2 ఏళ్లు కేటాయించే కార్యకర్తలను ఆహ్వానించారు. ఈ పిలుపుతో 2,453 మంది స్వయంసేవకులు తమ ఇళ్లు వదిలి పూర్తిస్థాయి సంఘ్ కార్యకలాపాల్లో పాల్గొన్నారు. అటు సంఘ్ కార్యకలాపాల్లో చేరే యువకుల సంఖ్య పెరుగుతోంది. ప్రతి ఏడాది, లక్షలాది మంది యూత్, ముఖ్యంగా 14–25 ఏళ్ల మధ్య వయసున్న వారే సంఘ్ లో చేరుతున్నారంటున్నారు. ఆర్ఎస్ఎస్ అంటే సామాజిక సేవలో ముందుంటుందన్న అభిప్రాయం ఉంది. వరదలు వచ్చినా, భూకంపాలు వచ్చినా, కొండ చరియలు విరిగిపడ్డా.. సమస్య ఏదైనా విపత్తుల్లో సహాయాలు చేస్తూ స్వయం సేవకులు కనిపిస్తుంటారు. ఇలాంటి సేవా కార్యక్రమాల పట్ల యువతలో ఆసక్తి పెంచేలా కార్యక్రమాలు నిర్వహించబోతున్నారు. సమాజానికి సేవ అన్నది ఆర్ఎస్ఎస్ కార్యకలాపాల్లో ప్రధాన అంశం. ఇటీవల కుంభమేళలోనూ వచ్చిన వారికి కంటి పరీక్షలు చేయించడం, పర్యావరణ పరిరక్షణ కోసం ఏక్ థైలా ? ఏక్ థాలి ప్రచారం చేసింది సంఘ్. ప్లాస్టిక్ ప్లేట్లు, పాలిథిన్ బ్యాగుల వాడకం తగ్గించడానికి ప్రయత్నించింది. ఇవే కాదు.. సౌత్ నార్త్ విషయాలపైనా సంఘ్ రియాక్ట్ అయింది. ఇది రాజకీయంగా ప్రేరేపితమైన విషయమన్నది. అలాగే మాతృభాష విషయంలోనూ స్పష్టత ఇచ్చింది. మాతృ భాషను విద్యలోనే కాకుండా మన దైనందిన జీవితంలోని అన్ని అంశాలలో ఉపయోగించాలన్నది ఆర్ఎస్ఎస్ మాట. మాతృ భాషపై ఆర్ఎస్ఎస్ ఒక తీర్మానాన్ని కూడా ఆమోదించింది. బహుళ భాషలు నేర్చుకుంటే ఉపయోగమని, కెరీర్ లాంగ్వేజ్ ఇంగ్లీష్ అని నేర్చుకుంటే తప్పులేదన్నది. సో సంఘ్ మ్యాటర్ ఖుల్లం ఖుల్లాగా ఉంది.

# ఈసారి కడపలో మహానాడు...
# మే నెలలో టీడీపీ పండుగ

- మొదటి పేజీ తరువాయి

పదవులు ఇ స్తాం. ఈ విషయంలో క్లారిటీతో ఉన్నాం. కష్టపడి పార్టీకోసం పనిచేయండి. ప్రస్తుత మన ప్రభుత్వం ఐదేళ్లు ఉంటుంది. తొలిసారి అవకాశం రాకపోయినా మూడు విడతల్లో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తాం. అధైర్యపడవద్దు అని లోకేశ్ చెప్పారు.

**అలకలు మాని పార్టీ కోసం పనిచేయండి...**

మే తర్వాత కేడర్ అంతా ప్రజల్లోకి వెళ్లాలి. మే నెలలో కడపలో మహానాడు నిర్వహించబోతున్నాం. ఈలోగా కుటుంబ సాధికార సమితులు, బూత్, క్లస్టర్ కమిటీలు, అనుబంధ సంఘాలు, జిల్లా కమిటీల నియమకాన్ని పూర్తి చేస్తాం. మహానాడులో జాతీయ అధ్యక్షుడి ఎన్నిక తర్వాత రాష్ట్ర కమిటీ నియమాకం చేపడతాం. పార్టీ కేడర్ అంతా ప్రతి 3 నెలలకు ఒకసారి ప్రజల్లోకి వెళ్లాలి. జగన్ పై కంటే పార్టీ కార్యకర్తల కోసమే నేను ఎక్కువగా పోరాడుతుంటాను. సమస్యలపై నిర్ణయం తీసుకునే వరకు అందరం కూర్చుని చర్చిద్దాం. ఒకసారి నిర్ణయం తీసుకున్నాక అందరం కలిసి పనిచేయాల్సిందే. అలకలుమాని నమ్ముకున్న సిద్ధాంతం కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలి.

**ఇకపై నిరంతరం యువరక్తం ఎక్కిస్తాం...**

ఇకపై పార్టీలో నిరంతరం యువరక్తం నింపాలని నిర్ణయించాం. యువత రాజకీయాల్లోకి రావాలి. ఏ నాయకుడు కూడా ఒకే పదవిలో మూడుసార్లకు మించి ఉండకూడదని ప్రతిపాదిస్తున్నాం. గ్రామస్థాయి అధ్యక్షుడికి కూడా పొలిట్ బ్యూరోలో స్థానం లభించే పరిస్థితి రావాలి. పార్టీలో కరడుగట్టిన కార్యకర్తలంతా అయిదేళ్లు నరకం అనుభవించారు. ఎన్నో కేసులుపెట్టి హింసించారు. హెూంమంత్రి అనితపై కూడా 23 కేసులు ఉన్నాయి. పాదయాత్ర సమయంలో పోలీసులు నాకు సెక్యూరిటీ అడిగితే ఇవ్వలేదు. ఇప్పుడు వద్దంటే వస్తున్నారు. రామతీర్థం వెళ్లడానికి బాబు గారు విశాఖ ఎయిర్ పోర్టుకు వస్తే రోడ్డుకు అడ్డుగా పొక్లయినర్లు పెట్టారు. పాదయాత్ర సమయంలో నా స్టూల్, మైక్ లాక్కున్నారు. ఈరోజు టైం బాగుంది కదా అని గతాన్ని మర్చిపోవద్దు. కుటుంబంలో మాదిరి పార్టీలో కూడా భిన్నాభిప్రాయాలు ఉంటాయి. పరిష్కరించుకొని ముందుకు సాగాలి.

**ఓర్పు, సహనంతో ప్రజల్లోకి వెళ్లండి...**

తెలుగుదేశం పార్టీలో కార్యకర్తే ఫస్ట్. కేడర్ కార్యాలయాలకు వెళ్లి చట్టపరంగా పరిష్కరించరించగలిగిన సమస్యలను స్థానికంగా పరిష్కరించేందుకు చొరవచూపాలి. మే నెల నుంచి ప్రతిరోజూ 300 మందికి చొప్పున పార్టీ కేడర్ కు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తాం. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో సమస్యలను ఎక్కడికక్కడే పరిష్కరించుకోవాలి. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 నెలలు అయింది. మరో రెండు నెలల్లో మహానాడు నిర్వహించుకోబోతున్నాం. ఇతర పార్టీ ఎమ్మెల్యే ఉన్నచోట సమన్వయ లోపం కారణంగా సమస్యలు వస్తున్నాయి. ఎమ్మెల్యే లేనిచోట అక్కడ ఇన్ చార్జి ప్రతి వారం కూర్చుని మాట్లాడుకోవాలి. చట్టపరిధిలోని పనుల కోసం కార్యకర్తలు కార్యాలయాలకు వెళితే పనులు చేయాల్సిందే. ఓర్పు, సహనంతో ప్రజల్లోకి వెళ్లాలి అని మంత్రి లోకేశ్ కార్యకర్తలను కోరారు. ఈ సందర్భంగా ఉత్తమ కార్యకర్తలను మంత్రి అభినందించారు. సభ్యత్వం, మన టీడీపీ, భవిష్యత్తుకు గ్యారంటీ వంటి అంశాల్లో అవార్డు అందుకున్న ధర్మాల ఆదిరెడ్డి అనే కార్యకర్తను ప్రత్యేకంగా అభినందించారు.

**తప్పుడు కేసుల ఎత్తివేతకు చర్యలు తీసుకుంటాం...**

ఈ సమావేశంలో పలు సమస్యలను కార్యకర్తలు మంత్రి లోకేశ్ దృష్టికి తెచ్చారు. వైసీపీ సర్పంచ్ లతో పాటు 10 శాతం వైసీపీ వారు కూడా టీడీపీ సభ్యత్వ కార్డులు తీసుకున్నారని తెలిపారు. అచ్యుతాపురం సెజ్ కు సంబంధించి ఆర్ అండ్ ఆర్ లో ఇంకా 200 మందికి స్థలాలు ఇవ్వలేదని, ఆ సమస్యను పరిష్కరించాలని కోరారు. పూడిమడకలో ఫిషింగ్ హార్బర్ నిర్మించాలని విన్నవించారు. ఉపాధి హామీ, నీరు–చెట్టు బిల్లులు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. కార్యకర్తలపై పెట్టిన తప్పుడు కేసులు ఎత్తివేయాలని కోరారు. ఉపాధి హామీ, నీరు–చెట్టు బిల్లులు, తప్పుడు కేసులకు సంబంధించి పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రత్యేక విభాగాన్ని సంప్రదించాలని మంత్రి లోకేశ్ కార్యకర్తలను సూచించారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్ దామచర్ల సత్య, యలమంచిలి నియోజకవర్గ టీడీపీ ఇన్ చార్జి ప్రగడ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రెండే రెండు బంగారు కుటుంబాలు ఉన్నాయి

- మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర ప్రజలందరినీ చంద్రబాబు ఏప్రిల్ ఫూల్ చేశారని చెప్పారు. పేదలను మరింత పేదలుగా చేస్తున్నారని విమర్శించారు.

మెడికల్ సీట్లను డబ్బున్నోళ్లకు ఇస్తున్నారని దుయ్యబట్టారు. వైద్య కళాశాలలు, గ్రామీణ ప్రాంతాల్లోని రోడ్లు, పోర్టులను ప్రైవేటు పరం చేస్తున్నారని ఆరోపించారు. గత టీడీపీ ప్రభుత్వంలో 58 కార్పొరేషన్లను ప్రైవేటు పరం చేసిన ఘనత చంద్రబాబుదని చెప్పారు. పీ4 పేరుతో డబ్బులు ఉన్నవాళ్లని, బడా బాబుల్ని వేదికపై కూర్చోబెడుతున్నారని అన్నారు. గతంలో జన్మభూమి, శ్రమదానం అని ప్రచారం చేసుకున్న చంద్రబాబు... ఇప్పుడు పీ4 పేరుతో ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్రంలో రెండే రెండు బంగారు కుటుంబాలు ఉన్నాయని... ఒకటి చంద్రబాబుది, మరొకటి పవన్ కల్యాణ్ దని అంబటి దుయ్యబట్టారు. పుట్టినప్పటి నుంచి చంద్రబాబు చేసినవన్నీ తప్పులేనని అన్నారు. ఎన్టీఆర్ దగ్గర పని చేసి... ఆయన పని పూర్తి చేశారని విమర్శించారు. లోకేశ్ లాంటి అసమర్థుడిని ప్రజలపై రుద్దాలని ప్రయత్నిస్తున్నారని ఎద్దేవా చేశారు. లోకేశ్ డబ్బులు వసూలు చేసి పవన్ కు ప్యాకేజ్ ఇస్తున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వానికి నూకలు చెల్లాయని... ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే రోజు దగ్గరపడిందని చెప్పారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన చంద్రబాబు, పవన్, జగన్

- మొదటి పేజీ తరువాయి

రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

నెల రోజులపాటు కఠిన ఉపవాస దీక్షలు, ఖురాన్ పఠనం, ప్రార్థనలతో రంజాన్ మాసం ముగిసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. జకాత్ పేరుతో సాటి వారిని ఆదుకునే దయాగుణం ముస్లిం వర్గంలోని మానవత్వానికి ప్రతిరూపమని ఆయన పేర్కొన్నారు. పేద కుటుంబాల సముద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు అల్లా దయ వల్ల విజయవంతం కావాలని చంద్రబాబు ఆకాంక్షిస్తూ అందరికీ పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఇస్లాంపై విశ్వాసం ఉన్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక రంజాన్ శుభాకాంక్షలు అంటూ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఖురాన్ అవతరించిన పవిత్ర మాసం ఇది అని ఆయన అన్నారు. భక్తిశ్రద్ధలతో కఠినమైన ఉపవాస దీక్షలు ముగించుకుని ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీక అయిన రంజాన్ పండుగను జరుపుకుంటున్న ముస్లిం సోదర సోదరీమణులందరికీ శుభాకాంక్షలు అంటూ వైఎస్ జగన్ ట్వీట్ చేశారు. అల్లా చూపిన మార్గంలో నడవాలని, అల్లా చల్లని దీవెనలు అందరికీ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు.

## ఎయిర్ అంబులెన్సులో హుటాహుటిన కొడాలి నాని ముంబైకి తరలింపు... వెంట ముగ్గురు వైద్యులు

- మొదటి పేజీ తరువాయి

గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. అప్పటి నుంచి నాని ఏఐజీ ఆసుపత్రిలోనే చికిత్స పొందుతున్నారు.

నానికి మూడు వాల్వ్ మూసుకుపోయాయని కాసేపటి క్రితం వైద్యులు హెల్త్ బులెటిన్ ద్వారా వెల్లడించారు. క్రిటికల్ సర్జరీ చేయాలని ఆయన కుటుంబ సభ్యులకు వైద్యులు సూచించారు. దీంతో, ఆయనను ముంబైలోని ఏషియన్ హార్ట్ ఇన్స్టిట్యూట్ కు తరలించాలని కుటుంబ సభ్యులు నిర్ణయించారు. ఈ క్రమంలో, సమయం వృథా చేయకుండా ఆయనను హుటాహుటిన ముంబైకి తరలిస్తున్నారు. హైదరాబాద్ నుంచి ఎయిర్ అంబులెన్స్ ద్వారా కొడాలి నానిని లిఫ్ట్ చేశారు. ఆయనతో పాటు ఎయిర్ అంబులెన్స్ లో ఏఐజీ ఆసుపత్రికి చెందిన ముగ్గురు వైద్యులు కూడా బయల్దేరారు. కొడాలి నాని ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిపై ఆయన అనుచరులు, వైసీపీ అభిమానులు ఆందోళన చెందుతున్నారు. నానికి బైపాస్ సర్జరీ నిర్వహించే అవకాశం ఉన్నట్టు సమాచారం.

## ఆఫ్ షోర్ మైనింగ్ టెండర్లు రద్దు చేయండి

- మొదటి పేజీ తరువాయి

వ్యక్తం చేశారు. ప్రభావాలను క్షుణ్ణంగా అంచనా వేయకుండా ప్రైవేట్ సంస్థలకు సముద్ర గనుల తవ్వకాల కేటాయింపులు చేయడం ఆందోళన కలిగిస్తోందని తెలిపారు. "కేరళ, గుజరాత్, అండమాన్ నికోబార్ తీరాల్లో సముద్ర గనుల తవ్వకాలకు కేంద్ర ప్రభుత్వం అనుమతించిన నిర్ణయాన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను" అని ప్రధాన మంత్రికి రాసిన లేఖలో ఆయన పేర్కొన్నారు. పర్యావరణ ప్రభావాలను అంచనా వేయకుండా సముద్ర గనుల తవ్వకాల టెండర్లను జారీ చేసిన విధానానికి వ్యతిరేకంగా తీర ప్రాంత ప్రజలు నిరసన తెలుపుతున్నారని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. దీనివల్ల తమ జీవనోపాధి, జీవన విధానంపై ప్రభావం చూపుతుందని లక్షలాది మంది మత్స్యకారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారని వివరించారు. 2023లో సవరించిన ఆఫ్ షోర్ ఏరియాస్ మినరల్ (డెవలప్‌మెంట్ అండ్ రెగ్యులేషన్) చట్టంపై తీవ్ర అభ్యంతరాలు ఎదుర్కొన్నాయని రాహుల్ గాంధీ తెలిపారు. ఆఫ్ షోర్ మైనింగ్ వల్ల సముద్ర జీవులకు ముప్పు, పగడపు దిబ్బలకు నష్టం మరియు చేపల నిల్వలు తగ్గిపోవడం వంటి ప్రతికూల ప్రభావాలు కలుగుతాయని అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయని పేర్కొన్నారు.

## సీఎం చంద్రబాబు ఆలోచనలు అద్భుతం..

- మొదటి పేజీ తరువాయి

అరకు కేఫ్‌లు విస్తరిస్తున్న తీరును చూసి ఆయన సంతోషిస్తారని పేర్కొన్నారు. పారిస్ కేఫ్‌ల్లోని ఎలక్ట్రానిక్ స్క్రీన్లపై అరకులోని గిరిజనుల జీవనశైలికి సంబంధించిన చిత్రాలు, వీడియోలు ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ఇక్కడి కాఫీ ప్యాకేజింగ్‌ను గిరిజనుల వేషధారణ, ఇండియాలోని వైవిధ్యమైన రంగుల స్ఫూర్తితో రూపొందించినట్లు పేర్కొన్నారు. ఇక ఈ నెల 29న కూడా ఆనంద్ మహీంద్రా ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఆసక్తికర పోస్టు పెట్టిన విషయం తెలిసిందే. పారిస్‌లో మా రెండో అరకు కాఫీ స్టాల్ అంటూ ఒక వీడియోను షేర్ చేశారు. దీనిపై సీఎం చంద్రబాబు స్పందిస్తూ... పచ్చని అరకులోయ నుంచి పారిస్ నడిబొడ్డుకు మేడ్ ఇన్ ఏపీ ఉత్పత్తి చేరడం, వరల్డ్‌వైడ్‌గా తగిన గుర్తింపు లభించడం స్ఫూర్తిదాయకమని అన్నారు.

### రోజా విమర్శలకు కౌంటర్ ఇచ్చిన
## మంత్రి వాసంశెట్టి సుభాష్

- మొదటి పేజీ తరువాయి

ఆమె ధ్వజమెత్తారు. దీనిపై మంత్రి వాసంశెట్టి సుభాష్ స్పందించారు. అధికారంలో ఉన్నప్పుడు శ్రీవారి దర్శనం టికెట్లు అమ్ముకున్న వాళ్లు ఇప్పుడు నీతులు చెప్పడం విడ్డూరంగా ఉందని చురక అంటించారు. ఒక్కో సిఫారసు లేఖ మీద 100 మందికి దర్శనాలు చేయించిన ఘనత మీది కాదా? అని రోజాను ప్రశ్నించారు. తిరుమల లడ్డూని కూడా వదలకుండా అన్ని రకాలుగా అపవిత్రం చేసిన మీరు ఇప్పుడు నీతులు మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించడమే రోజా గారూ అంటూ మంత్రి వాసంశెట్టి ధ్వజమెత్తారు.

## ప్రధాని మోదీకి ప్రైవేట్ కార్యదర్శిగా నిధి తివారీ

- మొదటి పేజీ తరువాయి

అయిన నిధి తివారీ ప్రస్తుతం ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ)లో డిప్యూటీ సెక్రటరీగా పనిచేస్తున్నారు. మార్చి 29న వెలువడిన ఉత్తర్వుల ప్రకారం, కో-టెర్మినస్ ప్రాతిపదికన ప్రైవేట్ కార్యదర్శిగా తివారీ నియామకాన్ని క్యాబినెట్ నియామకాల కమిటీ ఆమోదించింది.

## హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై టోల్ ఛార్జీలు పెంపు

- మొదటి పేజీ తరువాయి

కారు, జీపు, లైట్ మోటార్ వాహనాలకు కిలోమీటరుకు 10 పైసలు పెంచారు. దీంతో ప్రస్తుతం ఉన్న ఛార్జీ రూ.2.34 నుంచి రూ.2.44కు పెరిగింది. మినీ బస్ మరియు ఎల్‌సీవీలకు 20 పైసలు పెంచారు. ఈ వాహనాలకు కిలోమీటరుకు ఛార్జీ రూ.3.77 నుంచి రూ.3.94కు పెరుగుతుంది. డబుల్ యాక్సిల్ బస్సులకు కిలోమీటరుకు రూ.6.69 నుంచి రూ.7కు పెంచారు. భారీ వాహనాలకు రూ.15.09 నుంచి రూ.15.78కి పెంచారు. ఓఆర్ఆర్ పై ఐఆర్బీ ఇన్‌ఫ్రా సంస్థ టోల్ వసూలు చేస్తోంది. పెరిగిన ఛార్జీలు రేపటి నుంచి అమల్లోకి వస్తాయి.

## మోదీ పదవీ విరమణ చేయాలని ఆలోచిస్తున్నట్లుగా ఉంది: సంజయ్ రౌత్




ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పదవీ విరమణ చేయాలని ఆలోచనలో ఉన్నారేమోనని, అందుకే ఆయన ఆర్ఎస్ఎస్ కార్యాలయానికి వెళ్లి ఉండవచ్చని శివసేన (యూబీటీ) నేత సంజయ్ రౌత్ అన్నారు. మోదీ నాగ్‌పూర్‌లోని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించడంపై సంజయ్ రౌత్ స్పందిస్తూ, గత పదేళ్లలో ఆయన ఎప్పుడూ ఆ కార్యాలయానికి వెళ్లలేదని, ఇప్పుడు వెళ్లడానికి ముఖ్య కారణం ఏదైనా ఉండి ఉండవచ్చని అభిప్రాయపడ్డారు. తన పదవీ విరమణ ప్రణాళికల గురించి ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌తో చర్చలు జరపడానికి ఆయన అక్కడకి వెళ్లి ఉంటారని భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఆర్ఎస్ఎస్ దేశ నాయకత్వంలో మార్పును కోరుకుంటున్నట్లు తాను భావిస్తున్నానని, వారు తదుపరి బీజేపీ చీఫ్‌ను ఎన్నుకోవాలనుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ నియమాల ప్రకారం మోదీ కూడా రాజకీయాల నుంచి విరమించాలని కోరుకుంటున్నట్లుగా ఉందని ఆయన అన్నారు.

అందుకే ప్రధాని మోదీ మోహన్ భగవత్‌ను కలిసి పదవీ విరమణ పత్రాన్ని సమర్పించి ఉంటారని ఆయన పేర్కొన్నారు. మోదీ రాజకీయ వారసుడు మహారాష్ట్ర నుంచే వస్తాడని తాను బలంగా విశ్వసిస్తున్నానని సంజయ్ రౌత్ అన్నారు.

**సంజయ్ రౌత్ వ్యాఖ్యలపై స్పందించిన ఫడ్నవీస్**

సంజయ్ రౌత్ వ్యాఖ్యలపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ స్పందించారు. మోదీ నాయకత్వంలో తాము ఇంకా చాలా ఏళ్లు పని చేస్తామని అన్నారు. 2029లోనూ ఆయన ప్రధానిగా సేవలు అందిస్తారని ధీమా వ్యక్తం చేశారు. సమర్థవంతమైన నాయకుడు తమను నడిపిస్తున్నప్పుడు వారసుడి కోసం వెతకాల్సిన అవసరం లేదని అన్నారు. నరేంద్ర మోదీ 11 ఏళ్ల క్రితం ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. ఆయన తొలిసారిగా ఆదివారం నాడు ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు.




పెన్ పవర్
ప్రకాశం

# వెట్టి చాకిరి ఒక సామాజిక నేరం

## సామాజికవేత్త మాలకొండ రెడ్డి

**లింగసముద్రం పెన్ పవర్, మార్చి 31:** వెట్టి చాకిరి నిర్మూలన చట్టం 1976 ను పటిష్టంగా అమలు చేసి శ్రామిక ప్రజలను చైతన్య ప్రచాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని లోక్ అదాలత్ సభ్యులు సామాజిక కార్యకర్త ఎం మాలకొండ రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. ఒక వ్యక్తి వస్తురూపమైన కానీ ధన రూపేన గాని చేసిన అప్పుకు ప్రతిఫలంగా తాను కానీ తన కుటుంబ సభ్యులు రుణదాత వద్ద వారసత్వంగా చాకిరీ చేయుట ను వెట్టి చాకిరి అంటారని అన్నారు. ఈ యొక్క చట్టం ఉద్దేశం అణగారిన వర్గాలను



ఆర్థికంగా శారీరక శ్రమను దోపిడీ చేయుట ను నిర్మూలించుట ఈ చట్టం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఎక్కడైనా ఎవరైనా పిట్టిచాకిరి చేయించుకున్నచో అలాంటి సమాచారాన్ని జిల్లా కలెక్టర్ ఈ కమిటీకి చైర్మన్గా వ్యవహరిస్తారు కాబట్టి వారి దృష్టికి తీసుకుని వచ్చి వారిని రక్షించాలని కోరినారు ప్రజాస్వామిక వాదులు భారత రాజ్యాంగ నిర్మాత లు కలలు కన్నా నవ సమాజాన్ని నిర్మించడానికి కృషి చేయాలని కోరారు.



# రైతన్నను నట్టేట ముంచిన నకిలీ విత్తనాలు

**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మార్చి 31**

దళారుల మాటలు నమ్మి మొక్క జొన్న పంట సాగు చేసి నాలుగు నెలల కాలం పాటు చెమటోడ్చి కష్ట పడి కంటికి రెప్పలా పంటను కాపాడుకుంటూ వచ్చామని చివరకు పంట కంకిదశకు వచ్చేటప్పటికి గింజ రాక పూర్తిగా నష్టపోయామని మొక్కజొన్న పంట సాగు చేసిన రైతులు విలపిస్తున్నారు తీరా చూస్తే అవి నకిలీ విత్తనాలు కావడంతో పంట పండక పూర్తిగా నష్టపోయామని మండల పరిధిలోని కొండ బోయినపల్లి గ్రామానికి చెందిన మట్లె నాగార్జున మరియు గోరింటపల్లి గ్రామని చెందిన యం. సుబ్బారావు, మాలకొండయ్య లు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని కొండ్రాజుపల్లి గ్రామానికి చెందిన మట్లీ నాగార్జున తమ సొంత భూమిలో ఎ"3.50 సెంట్లు మరియు గోరింటపల్లి గ్రామానికి చెందిన యం. సుబ్బారావు, మాలకొండయ్య లు గోరింటపల్లి గ్రామానికి చెందిన చింతం ఆవులయ్య దగ్గర 10 ఎకరాల పొలమును కౌలుకు తీసుకొని మొక్కజొన్న వేశారు. బేస్తవారిపేట మండలం సింగసానిపల్లి గ్రామానికి చెందిన మండ్ల రామయ్య ద్వారా లక్ష్మీ ప్రసన్న సీడ్స్ కంపెనీ కి చెందిన ఏజెంట్ నారాయణ ఐదు నెలల క్రితం మొక్కజొన్న విత్తన ఉత్పత్తికి సంబంధించి మొక్కజొన్న విత్తనాలను సరఫరా చేశారు కంపెనీవారు ఎకరాకు 30 క్వింటాలు పండుతాయని, వాటిని మరలా కంపెనీవారే టన్నుకు 26 వేల రూపాయలకు కొనుగోలు చేస్తామని చెప్పారని తెలిపారు. పెట్టుబడి సహాయంగా కంపెనీవారే ఎకరాకు కొంత డబ్బులు మరియు పురుగు మందులు సరఫరా చేశారన్నారు. తాము ఐదు నెలలు కష్టపడి పంట పండించగా దిగుబడి రాలేదని రైతులు వాపోయారు. ప్రతి ఎకరాకు 50 వేల ఖర్చు అయిందని, కంకి దశకు వచ్చేటప్పటికి గింజలు రాలేదని రైతులు తెలిపారు ఈ విషయమై విత్తనాలు సరఫరా చేసినటువంటి విత్తన కంపెనీ యజమాని నారాయణ తో మాట్లాడగా తాము ఇచ్చిన విత్తనాలలో ఎటువంటి లోపం లేదు నీకు దిక్కు ఉన్నచోట చెప్పుకోండి అని అంటున్నారని వాపోయారు. ఈ సందర్భంగా రైతు మట్లే నాగార్జున మాట్లాడుతూ మధ్యవర్తి రామయ్య ద్వారా ఏజెంటు నారాయణ మా గ్రామమునకు వచ్చి లక్ష్మీ ప్రసన్న సీడ్స్ కంపెనీ గురించి తెలియపరచి మొక్కజొన్న పంట సాగు చేసుకునేటట్లు మాయ మాటలు చెప్పి ఎకరాకు 20,000 రూపాయలు పెట్టుబడి సాయం కింద ఇస్తామని చెప్పి 10,000 రూపాయలు మాత్రమే ఇచ్చారు పంట దిగుబడి రాకపోతే ఒక ఎకరాకు 40వేల రూపాయలు ఇస్తామని చెప్పినారు పంట బాగా పండిన ట్లయితే ఒక టన్నుకు 30 వేల రూపాయలకు కొనుగోలు చేస్తామని చెప్పి మమ్మల్ని మోసం చేశారని రైతులు తెలిపారు నాలుగు నెలల నుండి సాగు చేస్తూ మొక్కజొన్న ఏపుగా పెరిగి కంకి దశకు వచ్చేసరికి మొక్కజొన్న కంకులకు విత్తనాలు రాలేదని ఒట్టి కంకులు మాత్రమే దర్శనమిస్తున్నాయని రైతులు వాపోయారు వ్యవసాయ శాఖ అధికారిని సంప్రదించగా కంపెనీ వారితో మాట్లాడి సమస్యను పరిష్కరించుటకు కృషి చేస్తానని చెప్పినట్లు రైతులు తెలిపారు మధ్యవర్తి రామయ్య పంట రాకపోతే నష్టపరిహారం కంపెనీ ద్వారా ఇప్పించే బాధ్యత నాది అని అర్జీ రూపంలో వ్రాసి వ్రాత పూర్వకంగా సంతకం చేసి ఇచ్చారని అన్నారు లక్ష్మీ ప్రసన్న సీడ్స్ కంపెనీ ఏజెంట్ నారాయణ ను పరిచయం చేసిన రామయ్య నేను ఏం చేయలేనని ఏజెంట్ నారాయణ మీద చర్య తీసుకోండని తప్పుకుంటున్నారని తెలిపారు. ఈ విషయంపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు నష్టపోయిన రైతులు తెలిపారు. కావున సంబంధితశాఖ అధికారులు స్పందించి నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై చర్యలు తీసుకొని తమకు నష్టపరిహారం ఇప్పించాలని రైతులు వాపోయారు.





## గిద్దలూరు ఈద్గాహ్‌లో ఈద్ ఉల్ ఫిత్ర్ నమాజ్





**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 31**

రంజాన్ సందర్భంగా గిద్దలూరు లోని గిద్దలూరు- నంద్యాల రోడ్డు మార్గంలో గల ముస్లీం సోదరులు ఈద్గాహ్ లో ఈద్ ఉల్ ఫిత్ర్ నమాజ్ లో పాల్గొన్న వేలాది మంది పాల్గొని నమాజ్ ను భక్తి శ్రద్ధ లతో నిర్వహించారు. ఉదయం 8.30 గంటలనుండే ఈద్గా వద్దకు పట్టణంలో ని ముస్లీం లు సమూహాలుగా బయలుదేరివెళ్లారు. భక్తి శ్రద్ధలతో నమాజ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మత పెద్దలు ఆధ్యాత్మిక ఉపన్యాసాలు చేశారు అందరు కలిసి మెలసి జీవిచాలని, సుఖ శాంతులు కలగాలని కోరుకున్నారు. అనంతరం దానధర్మాలు నిర్వహించారు. గిద్దలూరు అర్బన్ సీఐ సురేష్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు ముస్లీల నమాజ్ లో గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి పాల్గొని ముస్లీం సోదరులకు సంఘీభావంతెలిపి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## రంజాన్ పండగ పర్వదిన సందర్భంగా నల్ల రబ్బన్ ధరించి నిరసన



**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 31**

గిద్దలూరు పట్టణంలోని అమరావతి జాతీయ రహదారి నంద్యాల రోడ్డులో గల ఈద్గాలో సోమవారం పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లింలు వేల సంఖ్యలో నమాజ్ లో పాల్గొన్నారు.వక్ఫ్ సవరణ బిల్లు 2024 వ్యతిరేకంగా ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు (ఎఐఎంపిఎల్‌బి) పిలుపు మేరకు నల్ల రిబ్బన్లు ధరించి నమాజ్ లో తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వక్ఫ్ సవరణ బిల్లు పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని ఈ బిల్లును వెంటనే కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ,రాజ్యాంగపరమైన ముస్లింల హక్కుల కోసం పోరాడుతున్నామని , నమాజు అనంతరం శాంతియుతంగా తమ నిరసన వ్యక్తం చేశామని ముస్లిం మత పెద్దలు తెలియజేశారు.

## శ్రీనారాయణస్వామి దేవస్థానం ఆదాయం రూ.1,68,200/-



**చంద్రశేఖరపురం పెన్ పవర్ మార్చి 24**

చంద్రశేఖరపురం మండలం మిట్టపాలెం గ్రామం లో వెలిసియున్న పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ నారాయణ స్వామి దేవస్థానము నకు ఆదివారం భక్తులు నుండి వివిధ రూపాల ద్వారా రూ.1,68,200/- ఆదాయము వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహ బాబు తెలిపారు టికెట్లు అమ్మకం ద్వారా ఆదాయము రూ.49,730/-, లడ్డు ప్రసాదం అమ్మకం ద్వారా ఆదాయము రూ.29,940/- , శాశ్వత అన్నదానం విరాళముల ద్వారా ఆదాయము రూ.71,982/- పంచామృత అభిషేకమునకు విరాళముల ద్వారా ఆదాయము 16,548/- రూపాయలు ఆదాయము వచ్చినట్లు తెలిపారు.

## వైభవంగా లక్ష్మీ నారసింహ స్వామి కళ్యాణం





**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మార్చి 31**

లక్ష్మీనారసింహ స్వామి వారికి జరిగిన కళ్యాణ మహోత్సవంతో సీతారామపురం ప్రాంతం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. వందలాది. గా తరలివచ్చిన భక్తజనుల జయజయధ్వానాల నడుమ స్వామి వారి కళ్యాణం ఆద్యంతం కడు రమణీయంగా సాగింది. శ్రీ లక్ష్మీనారసింహ స్వామి కళ్యాణ మహోత్సవ కమిటీ ఆధ్వర్యంలో లోక కళ్యాణార్థం ఒంగోలు నగరంలోని సీతారామపురం శర్మ కాలేజీ మైదాన ప్రాంతంలో జరిపించిన నారసింహుని కళ్యాణోత్సవం కన్నుల పండుగగా సాగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు ముందుగా చూడచక్కగా ఏర్పాటు చేసినవంటి కళ్యాణ వేదిక పై శోభా యమానంగా అలంకరించిన లక్ష్మీ నారసింహుని ఉత్సవమూర్తులను కొలువు తీర్చారు. అనంతరం వేద పురోహితుల వేద మంత్రోచ్చరణల నడుమ కళ్యాణ మహోత్సవాన్ని నయనమనోహరంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కామేపల్లి సీతారామయ్య దంపతులు దేవతామూర్తులకు పట్టు వస్త్రాలను, తలంబ్రాలను సమర్పించి నారసింహ స్వామి వారి కృప ప్రజల అందరిపై ఉండాలని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు నూతలపాటి శివప్రసాద్, వలేటి వీరబ్రహ్మం,గోనుగుంట శివప్రసాద్, కొండపి వేంకటేశ్వర్లు, ఆదిమూలం గిరి, కొల్లాబత్తిన రమేష్ బాబు, వాకాటి వేంకటేష్, పూసపాటి పవన్ కుమార్,పూసపాటి రమేష్ బాబు, నారాయణ శివ, యలమందల సుబ్బారావు , వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో రంజాన్



**పొన్నలూరు పెన్ పవర్ మార్చి 31**

మండల కేంద్రమైన పొన్నలూరు, కే అగ్రహారం, మాలపాడు, జెడ్ మేకపాడు గ్రామాలలో సోమవారం రంజాన్ పండుగను చాలా భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ముస్లింల పవిత్ర రంజాన్ పండగను ముస్లిం సోదరులు ఈద్గాల వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.అనంతరం ఒకరినొకరు అలింగణం చేసుకొని ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. మసీదులు, ఈద్గాల వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలు గ్రామాలలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు. నమాజు అనంతరం స్నేహితులు బంధుమిత్రులు అలింగనాలు చేసుకొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## కనిగిరి నియోజకవర్గ అభివృద్ధికి శాసనసభ్యులు ఉగ్ర కృషి ప్రశంసనీయం

### - మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, మార్చి 31**

కనిగిరి నియోజకవర్గం అభివృద్ధికి శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చేస్తున్న కృషి ప్రశంసనీయమని మాజీ ఏఎంసీ చైర్మన్ దారపునేని చంద్రశేఖర్ అన్నారు. సోమవారం కనిగిరి నియోజకవర్గం పిసి పల్లి మండలంలోని దివాకరపురంలో ఈనెల 2న శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కృషితో మంత్రి నారా లోకేష్, రిలయన్స్ సంస్థల ఎనర్జీ విభాగం అధ్యక్షులు అనంత్ అంబానీ దివాకరపురానికి రానున్న సందర్భంగా కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, ఉదయగిరి టీడీపీ సీనియర్ నాయకులు చంద్ర ఉమామహేశ్వరరావు సభా స్థలిలో జరుగుతున్న ఏర్పాట్లను శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, వై పాలెం టీడీపీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు తో కలిసి పర్యవేక్షించారు. రిలయెన్స్ బయోగ్యాస్ ప్లాంటు కనిగిరి నియోజకవర్గంలో ఏర్పాటు చేయడం అభినందనీయమని, శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని, రాష్ట్రంలో ఐదేళ్లలో 11వేల మెట్రిక్ టన్నుల సిబిజిని ఉత్పత్తి చేసేందుకు సంకల్పంతో ఉన్నానని, మూడున్నర లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని రిలయన్స్ సంస్థ స్పష్టం చేసిందని, అందులో భాగంగా ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గ పరిధిలో బయోగ్యాస్ ప్లాంటు ఏర్పాటుకు రాష్ట్ర మంత్రి లోకేష్ తో కలిసి అనంత్ అంబానీ శంకుస్థాపన చేయడం ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి నియోజకవర్గం కోసం చేస్తున్న కృషి అభినందనీయమని నియోజకవర్గ ప్రజలు కొనియాడుతున్నారని అన్నారు. పామూరు మాజీ సర్పంచ్ కావిటి వెంకటసుబ్బయ్య, సి ఎస్ పురం టిడిపి మండల పార్టీ అధ్యక్షులు బొమ్మన బోయిన వెంగయ్య, వెంకటాద్రి, తోడేటి గోపి, బొబ్బురి రమేష్ , మన్నేపల్లి శ్రీను, ప్రముఖ బిల్డర్ శ్రీనివాస వర్మ, యరసింగ్ రాయుడు, మట్లె రాహుల్ యాదవ్, పలువురు టీడీపీ నాయకులు తదితరులు వారి వెంట ఉన్నారు.



## ఈద్గా మైదానంలో ఎమ్మెల్యే ఈద్ ముబారక్

**ఆర్ సి ఇన్ చార్జ్ యర్రగొండపాలెం పెన్ పవర్ మార్చి 31**

రంజాన్ పండుగ సందర్భంగా జామియా మసీదు ఆవరణంలోని ఈద్గా మైదానంలో వైయస్సాఆర్ సిపి రాష్ట్ర అధికారప్రతినిధి, ఎమ్మెల్యే తాటిపర్తిచంద్రశేఖర్ పాల్గొని ముస్లీం సోదరులకు ఈద్ ముబారక్ తెలిపారు.ఈద్గా మైదానంలో మౌలానా హిదయతుల్లా రంజాన్ పండుగ ప్రసంగం అనంతరం పట్టణంలోని ముస్లీం సోదరులను ఆలింగనం చేసుకుని ఆయన ఈద్ ముబారక్ తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాటిపర్తి మాట్లాడుతు ముస్లీం సోదరులు రంజాన్ మాసంలో ఉపవాస దీక్ష చేపట్టి నేడు ఈద్గావద్ద రంజాన్ జరుపుకోవడం గొప్పవిషయమని వారి నిష్కలంక మనసుకు అభినందనలని అన్నారు.ప్రేమ పూర్వకమైన ముస్లీం సోదరుల ఆలింగనం ,భుజం భుజం కలుపుతు స్వచ్ఛమైన ప్రేమను చూపడం గొప్ప అనుభూతని అన్నారు. ప్రేమ ,అభిమానం ముస్లీం సొదరుల స్వంతమని వారి ఉపవాస దీక్షలు ఫలించి ,వారి జీవితాలలో అంతా మంచి జరగాలని ఆశించారు.అనంతరం నమాజు ముగించుకుని వచ్చేవారిని ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ తెలిపారు.ఈ కార్యక్రమంలొ మండల వైసిపి నాయకులు ,కార్యకర్తలు పాల్గోన్నారు.



# ఆనందోత్సవాలతో ప్రశాంతంగా ముగిసిన రంజాన్ పర్వదిన వేడుకలు

**30 రోజుల ఉపవాసాల అనంతరం సోమవారం రంజాన్ పర్వదినాన్ని జరుపుకున్న ముస్లింలు.**

**తక్బీర్ పాడుకుంటూ ఈద్గా వద్దకు చేరిన ముస్లిం సోదరులు -మత పెద్దల ఆధ్వర్యంలో ఈద్గాల వద్ద జరిగిన ప్రత్యేక నమాజులు.**

**నమాజుల అనంతరం పరస్పరం ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ తెలుపుకున్న ముస్లింలు.**

**కొమరోలు ఎస్సై నాగరాజు ఆధ్వర్యంలో ఈద్గాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు -ప్రశాంతంగా సాగిన రంజాన్ పర్వదిన నమాజులు.**









**కొమరోలు పెన్ పవర్ మార్చి 31**

30 రోజుల కఠోర ఉపవాసాల అనంతరం సోమవారం మండలంలోని ముస్లింలు ఈదుల్ ఫితర్ రంజాన్ పర్వదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈనెల ఒకటవ తేదీన రంజాన్ నెలవంకను చూసిన ముస్లింలు ఆ రోజు నుంచి తరావీహ్ నమాజులు ప్రారంభించారు .మరుసటి రోజు నుంచి ఉపవాసాలు చేపట్టారు. ఒకవైపు మండుతున్న ఎండలు, మరోవైపు తీవ్రమైన వడగాడుపుల మధ్య ముస్లిం సోదరులు మహిళలు పిల్లలు ఉపవాసాలను కొనసాగించారు. కాగా ఈనెల 30వ తేదీ ఆదివారం నెలవంక కనిపించడంతో తరావిక్ నమాజులు నిలిచిపోయాయి. ఇక ఆదివారం తో చివరి ఉపవాసాన్ని ముగించారు. సోమవారం ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఆ సందర్భంగా నూతన దుస్తులు ధరించిన ముస్లిం సోదరులు, మగ పిల్లలు ఆయా గ్రామాలలోని మసీదుల వద్దకు ఉదయం 9 గంటలకు చేరుకొని అక్కడి నుండి ర్యాలీగా అల్లాహు అక్బర్ అనే తక్బీర్ పాడుకుంటూ గ్రామాల వెలుపలగల ఈద్గాల వద్దకు చేరారు .అక్కడ మత పెద్దలు ప్రత్యేక నమాజులు నిర్వహించారు. నమాజులు ,దువా అనంతరం ముస్లింలు పరస్పరం ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. కొమరోలు లోని మూడు మసీదుల పరిధిలోని ముస్లింలు ఉదయం తొమ్మిది గంటలకు జామియా మసీదు వద్దకు చేరి అక్కడి నుండి భారీ ర్యాలీగా తప్పెట్లతో పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా దక్షిణం వైపున పెట్రోల్ బంకు సమీపంలో ఉన్న ఈద్గా వద్దకు చేరుకున్నారు .దాదాపు 2,000 మందికిపైగా ముస్లింలు ఈద్గా వద్దకు చేరడంతో ఈద్గా నిర్వాహకులు దాతల సహకారంతో భక్తులు ఎండ వేడిమికి ఇబ్బందులు పడకుండా షామియానాలను, తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేశారు. అక్కడ జామియా మసీదు పేస్ ఇమామ్ షఫీ ఉల్లా ఆధ్వర్యంలో ప్రత్యేక నమాజులు జరిగాయి .ఆ సందర్భంగా ఆయన ఖురాన్ పఠణం చేసి రంజాన్ పర్వదిన ప్రాముఖ్యతను ముస్లింలు పాటించవలసిన ధర్మాలను ఆచరించవలసిన సూక్తులను వివరించారు .అనంతరం ముస్లింలు పరస్పరం ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. దానధర్మాలు చేస్తూ ఇళ్లకు చేరుకున్నారు .ఇక మహిళలు బాలికలు ఇళ్లలోనే ఈద్-ఉల్-ఫితర్ నమాజులు నిర్వహించుకున్నారు. కొమరోలు మండలంలోని కొమరోలు ,అల్లినగరం, రెడ్డి చర్ల, మల్లారెడ్డి పల్లె ,ఎడమకల్లు ,పోసు పల్లె ,ముక్తాపురం, రాజుపాలెం, దద్దవాడ ,గుంద్రెడ్డి పల్లె ,నల్లగుంట్ల, హనుమంత రాయిని పల్లె తదితర గ్రామాలలోని ఈద్గాల వద్ద ఈద్-ఉల్-ఫితర్ నమాజులు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. ఈద్-ఉల్-ఫితర్ నమాజులను పురస్కరించుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు వీలుగా కొమరోలు ఎస్సై నాగరాజు ఈద్గాల వద్ద తమ సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహించి పర్యవేక్షించారు .దీనితో రంజాన్ పర్వదిన వేడుకలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. పలువురు ముస్లిమేతరులు ముస్లింలకు ఈద్ ముబారక్ తెలిపి మతసామరాస్యాన్ని నెలకొల్పారు.

## యర్రం పిచ్చమ్మ దశ దిన ఖర్మ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు





**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మార్చి 31**

రాజ్యసభ సభ్యులు వై వి సుబ్బారెడ్డి గారి మాతృమూర్తి యర్రం పిచ్చమ్మ దశ దిన ఖర్మ సోమవారం ఒంగోలు లోని సాయి ఐటి ఎ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు పాల్గొని పిచ్చమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ వై వి సుబ్బారెడ్డి గారిని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## రంజాన్ సందర్భంగాభక్తిశ్రద్ధలతో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు









**పెన్ పవర్, కంభం మార్చి 31:**

రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలను జరుపుకున్నారు. ఈద్ అల్ ఫితర్ దీనిని చిన్న ఈద్ అని కూడా పిలుస్తారు. ఈ సందర్భంగా కంభంపట్టణంలోని ఈద్గా వద్దకు ముస్లింలు అధిక సంఖ్యలో చేరి సామూహిక ప్రార్ధనలు జరిపారు. అందరూ కలసి మెలసి జీవించాలని ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం సుఖశాంతులు కలగాలని ముస్లిం సంఘ పెద్దలు తమ ప్రార్థనలో అల్లాను వేడుకున్నారు. ప్రార్థనల అనంతరం ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు .రంజాన్ పండుగ ప్రత్యేక ప్రార్థనల కోసం వచ్చిన ముస్లిం సోదరులకు సామూహిక ప్రార్ధనల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు లు బందోబస్తు నిర్వహించారు.

## ముస్లీం సోదరులకు తెలుగుదేశం నాయకుల ఈద్ ముబారక్

**ఆర్ సి ఇన్ చార్జీ యర్రగొండపాలెం పెన్ పవర్ మార్చి 31**

రంజాన్ పండుగ సందర్భంగా పట్టణ ముస్లీం సోదరులకు టిడిపి నియోజకవర్గ ఇన్ చార్జీ గూడూరి ఎరిక్షన్ బాబు,,మాజి జిల్లాపరిషత్ వైస్ చైర్మేన్ ప్రముఖ వైధ్యులు మన్నేరవీంద్రలు ఈద్ ముబారక్ తెలిపారు.జామియ మసీదు ఆవరణంలోని ఈద్గా మైదానంలోలో ఈదుల్ ఫితర్ అనంతరం నమాజు ముగించుకుని వస్తున్నావారికి కలిసి శుభాకాంక్షలు తెలిపారు.తెలుగుదేశంపార్టిలోని రెండు గ్రూపులు వేరు వేరుగా ముస్లీం సోదరులకు ఈద్ ముబారక్ తెలుపడం చర్చాంశనీయంగా మారింది.పవిత్ర రంజాన్ సందర్భంగా ఈద్గాలో నమాజు చేసుకుని వస్తున్న పట్టణ ముస్లీంలకు టిడిపిలోని వర్గరాజకీయం ముస్లీం సోదరులకు ఆశ్చార్యానికి గురిచేసింది. టిడిపిలోని ఏ నాయకుడిని కలిస్తే ఎవరికి కోపం వస్తుందోనని పండగ పూట ఈద్గా వద్ద కూడా ఇదేమి రాజకీయం అంటు విమర్శలు గుప్పించారు.ఈ కార్యక్రమంలో టిడిపిలోని ఇరువర్గాలు ముస్లీం సోదరులకు ఈద్ ముబారక్ చెప్పేందుకు పోటిపడటం విశేషం.





## అల్లినగరంలో తండ్రి కుమారుడు స్వర్గీయ షేక్ అబ్దుల్ ఖాదర్,షేక్ అబ్దుల్ రహమాన్‌ల స్మారక చలివేంద్రం ఏర్పాటు

*పోలీస్ శాఖలో పనిచేస్తూ మృతి చెందిన తండ్రి ,కొడుకులు.*

*తండ్రి అబ్దుల్ ఖాదర్ జ్ఞాపకార్థం గత దశాబ్ద కాలంగా వేసవికాలంలో చలివేంద్రాన్ని నిర్వహించిన కుమారుడు అబ్దుల్ రెహమాన్. -గత ఏడాది అబ్దుల్ రహమాన్ కూడా మృతి చెందడంతో ఆయన భార్య ,కుమార్తెలు ,మేనమామలు, గోల్కొండ బ్రదర్స్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు*

*హర్షం వ్యక్తం చేస్తున్న అలీనగరం గ్రామ ప్రజలు, ఇరువురు గ్రామాల ప్రజలు.*





**కొమరోలు పెన్ పవర్ మార్చి 31**

కొమరోలు మండలం అల్లినగరం గ్రామంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని తండ్రి, కుమారుడు స్వర్గీయ షేక్ అబ్దుల్ ఖాదర్ ,షేక్ అబ్దుల్ రహిమాన్ ల జ్ఞాపకార్థం సోమవారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. స్వర్గీయ షేక్ అబ్దుల్ ఖాదర్ గత 30 సంవత్సరాల క్రితం నంద్యాలలో పోలీస్ హెడ్ కానిస్టేబుల్ గా పని చేస్తూ గుండెపోటుతో మృతి చెందారు .దీనితో ఆయన పెద్ద కుమారుడు అబ్దుల్ రెహ్మాన్ కు పోలీస్ శాఖలో ఉద్యోగ అవకాశం కలిగింది .ఆ మేరకు అబ్దుల్ రెహమాన్ ప్రకాశం జిల్లాలో ఎస్పీల వద్ద ,డిఎస్పీల వద్ద సిసిగా పనిచేశారు. అయితే గత ఏడాది అబ్దుల్ రెహ్మాన్ కూడా అనారోగ్యంతో మృతి చెందాడు. తండ్రి అబ్దుల్ ఖాదర్ మృతి చెందడంతో ఆయన కుమారుడు అబ్దుల్ రెహ్మాన్ తండ్రి జ్ఞాపకార్థం తన మేనమామలైన గోల్కొండ బ్రదర్స్ సహకారంతో అల్లినగరంలో ప్రతి సంవత్సరం వేసవికాలంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి దాహార్తి తీర్చేవాడు .దీనితో ఆ గ్రామ ప్రజలు అబ్దుల్ రెహమాన్ ను అభినందించేవారు. అయితే అబ్దుల్ రహిమాన్ కూడా అనారోగ్యంతో మృతి చెందడంతో అబ్దుల్ రహిమాన్ భార్య, ఇద్దరు కుమార్తెలు ,అబ్దుల్ రహిమాన్ మేనమామలైన గోల్కొండ బ్రదర్ సహకారంతో సోమవారం అల్లినగరం గ్రామంలో స్వర్గీయ షేక్ అబ్దుల్ ఖాదర్, స్వర్గీయ షేక్ అబ్దుల్ రహిమాన్ ల జ్ఞాపకార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు .దీనితో ఆ గ్రామ ప్రజలు షేక్ అబ్దుల్ ఖాదర్, షేక్ అబ్దుల్ రెహమాన్ చేసిన సేవలను తలుచుకుంటూ వారి జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు చేసిన అబ్దుల్ రెహమాన్ భార్య కుమార్తెలను గోల్కొండ బ్రదర్స్ ను అభినందించారు.

# ముస్లింల హక్కులను కాలరాసే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లింల నిరసన

**నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలిపిన దొనకొండముస్లిం మైనార్టీలు**

**కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును తక్షణమే విరమించుకోవలని ముస్లింల డిమాండ్**

**దొనకొండ మార్చి 31 పెన్ పవర్**

మండలంలో ముస్లిం ప్రజల హక్కులను కాలరాసే విధంగా, విలువైన వక్ఫ్ ఆస్తులను కాజేయాలనే దురుద్దేశ్యంతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ముస్లింలకు వ్యతిరేకంగా వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును తీసుకోరావాలని ప్రయత్నలు చేస్తుందని, ఈ చర్యలను ముస్లిం సమాజం తీవ్రంగా వ్యతిరికిస్తుందని ముస్లిం సంఘాల ప్రతినిధులు పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో మొట్ట మొదటి సారిగా ప్రతిపక్షలా అభ్య%ళి%తరాలను పరిగణలోకి తీసుకోకుండా మొండిగా ఈ బిల్లును



తీసుకోరావలనే బీజేపీ కుట్రలను మేం ఎట్టి పరిస్థితిల్లో అంగీకరించమన్నారు. యావత్తు దేశ ముస్లిం సమాజం ఈ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లింల పోరాటం కొనసాగుతు%ళి%దని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును తక్షణమే విరమించుకోవలని ముస్లింలు డిమాండ్ చేశారు. ఈ మేరకు ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆదేశాల మేరకు ఈదుల్ ఫితర్ (రంజాన్) నమాజుకు ముస్లిం ప్రజలు నల్ల రిబ్బన్లు ధరించి తమ నిరసనను వ్యక్త%ళి% చేశారు.ఈ కార్యక్రమంలో ముస్లిమ్స్ పెద్దలు తదితరులు పాల్గొన్నారు ముస్లి%ళి%ల హక్కులను కాలరాసే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లింల నిరసన.

# ఘనంగా ఈదుల్ ఫితర్ రంజాన్ వేడుకలు

ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు





**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మార్చి 31**

ముస్లిం పవిత్ర గ్రంథం "ఖురాన్" ఆవిర్భవించిన నెల రంజాన్, ఈ మాసంలో ఉపవాసాలకు చాలా ప్రాధాన్యత ఉంది నెలవంకతో ప్రారంభమైన రంజాన్ మాసం మళ్లీ నెలవంక రాకతో ముగుస్తుంది నెల రోజులపాటు అత్యంత నిష్ట నియమ నిబంధనలతో ఉపవాస దీక్ష పాటించి ఉపవాస దీక్షలు ముగించే రోజు ఈద్ ఉల్ ఫితర్ పండుగను చంద్రశేఖరపురం మండలంలో పలు గ్రామాలలో ఘనముగా జరుపుకున్నారు సోమవారం మండలంలోని కోవిలంపాడు, చంద్రశేఖరపురం, అరివేముల,దర్శిగుంటపేట, కోమటిగుంట్ల, అంబవరం కొత్తపల్లి, నల్లమడుగుల,ఆనికాళ్లపల్లి, ఉప్పలపాడు పలు గ్రామాలలో ఈద్గాల వద్ద ఈద్-ఉల్- ఫితర్ నమాజులు రంజాన్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. నూతన దుస్తులు ధరించి ముస్లిం సోదరులు, సోదరీమణులు కుటుంబ సభ్యులు ఈద్గాలు, మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేసి భక్తిశ్రద్ధలతో నమాజ్ కార్యక్రమం నిర్వహించారు మత పెద్దలు ఆధ్యాత్మిక ఉపన్యాసాలు చేశారు అందరూ కలిసిమెలిసి జీవించాలని ప్రజలందరికీ సుఖశాంతులు కలగాలని కోరుకున్నారు అనంతరం పేదలకు దానధర్మాలు చేశారు ముస్లిం సోదరులు సంతోషంతో స్నేహపూర్వకంగా అందరూ కలుసుకొని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు.

# డైరీ ఫార్మ్ ప్రారంభించిన ఎకనామిక్ టైమ్స్ ప్రకాశం జిల్లా కన్వీనర్ రాచూరి ఏలియా





**పామూరు, పెన్ పవర్, మార్చి31.**

మండలం దూబాగుంట గ్రామానికి చెందిన బక్క రవీంద్ర ప్రధానమంత్రి ఉపాధి కల్పనా కార్యక్రమం పథకం లో భాగంగా కెనరా బ్యాంకు వారి ఆర్థిక సహకారం తొ పది లక్షల విలువ గల డైరీ( గేదెలు) యూనిట్ ఏర్పాటు చేయటం జరిగింది ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన స్వయం కృషి సేవా సంస్థ అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్ మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి కోసం ప్రభుత్వం రూపొందించిన పథకాలు సద్వినియోగం చేసుకొని ఇతరులకు కూడా ఉపాధి ఇచ్చే విధంగా అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు. స్థానిక గ్రామస్తులు దళిత నాయకులు సూరిపోగు మాల్యాద్రి మాట్లాడుతూ రవి లాగా ఇతరులు కూడా సొంత వ్యాపారం ఏర్పాటు చేసుకొని అభివృద్ధి చెందాలని ఉన్న అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఉద్యోగం చేస్తూనే యువత కి తన శక్తిమేర ఉన్న అవకాశాలు తెలియజేస్తూ అందరికి సహకారం అందిస్తున్న రాచూరి ఏలియా ని వీరు అభినందించారు. ఈ కార్యక్రమం లో స్థానికులు యువత మహిళలు పాల్గొన్నారు.

# పొదిలిలో భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు







**పొదిలి, పెన్ పవర్, మార్చి 31**

పొదిలిలో సోమవారం నాడు రంజాన్ పండుగను ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు ఈ సందర్భంగా పట్టణంలోని ఈద్గా వద్దకు ముస్లింలు అధిక సంఖ్యలో చేరి సామూహిక ప్రార్ధనలు జరిపారు అందరూ కలసి మెలసి జీవించాలని, ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, సుఖశాంతులు కలగాలని ముస్లిం సంఘ పెద్దలు తమ ప్రార్థనలో అల్లాను వేడుకున్నారు అనంతరం ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకుని, పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు రంజాన్ పండుగ ప్రత్యేక ప్రార్ధనల కోసం వచ్చిన ముస్లిం సోదరులకు పొదిలి, కొనకనమిట్ల, మర్రిపూడి మండలాల ఫోటోగ్రాఫర్స్, మరియు వీడియో గ్రాఫర్స్ ల సంఘం ఆధ్వర్యంలో లస్సి ప్యాకెట్లు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్, వెంకటేశ్వర్లు, సబ్ ఇన్స్పెక్టర్ వేమన ల ద్వారా పంపిణీ చేశారు ఫోటోగ్రాఫర్ల సంఘం ప్రార్ధనల కోసం వచ్చిన ముస్లింల దాహార్తి తీర్చేందుకు లస్సి ప్యాకెట్లను సమకూర్చిన ఫోటోగ్రాఫర్ల సంఘం నాయకులు రావూరి శ్రీకాంత్, రాయల్ తదితర కమిటీ నాయకులకు పోలీస్ అధికారులు, ముస్లిం సంఘ పెద్దలు ప్రత్యేకంగా అభినందించారు అదేవిధంగా ఎస్ నాగూర్ మీరా,



సతీమణి నన్ను బి బి ల జ్ఞాపకార్థం వారి కుమారులు రసూల్ మహమ్మద్ తదితరులు చల్లటి మంచినీటి సరఫరా చేశారు ముస్లింల సామూహిక



ప్రార్ధనల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు నేతృత్వంలో, పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ వి వేమన గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు.

# విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టి బీభత్సం సృష్టించిన కారు

మద్యం మత్తులో కారు నడిపిన డ్రైవర్.

రాత్రి 11 గంటల సమయంలో కాబట్టి తప్పిన పెను ప్రమాదం.

ప్రమాదం నుంచి బయటపడ్డ వ్యాపారి ఓబయ్య ,మేరెమ్మ దంపతులు. -కార్ డ్రైవర్ కాశీని అదుపులోకి తీసుకొని డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసిన కొమరోలు ఎస్సై నాగరాజు.





**కొమరోలు పెన్ పవర్ మార్చి 31**

కొమరోలు పట్టణంలోని ప్రధాన రోడ్డుపై ఆదివారం రాత్రి ఒక కారు విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టి బీభత్సం సృష్టించింది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల కొమరోలు పట్టణానికి చెందిన ఒక కుటుంబం తమ కారులో ఆదివారం సాయంత్రం గిద్దలూరు కు వెళ్లి సినిమా హాల్లో ఫస్ట్ షో ముగించుకొని తిరిగి రాత్రి 10 గంటల సమయంలో ఇంటికి చేరారు .అయితే కారు డ్రైవర్ కాశి కుటుంబ సభ్యులను ఇంటిలో వదిలి కారులో తన ఇంటి వద్దకు వెళ్లేందుకు వెళ్తూ మార్గమధ్యంలో మద్యం సేవించాడు .ఆ తర్వాత అతడు కారులో వెళ్తుండగా మద్యం మత్తులో కొమరోలు లోని శ్రీ ఆంజనేయ చికెన్ సెంటర్ వద్ద రోడ్డు మార్జిన్ లో ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టాడు .దీనితో దీనితో విద్యుత్ స్తంభం రెండు ముక్కలై వేలాడింది ఆ సంఘటన లో విద్యుత్ తీగలు విరిగిన స్తంభం నుంచి వేలాడుతూ కిందికి సాగాయి. అయితే ప్రమాదం జరిగిన స్థలానికి పక్కనే గోపానపల్లి గ్రామానికి చెందిన వ్యాపారి ఓబయ్య, మేరమ్మ భార్యాభర్తలు తాము ఏర్పాటు చేసుకున్న పండ్ల దుకాణం ఎదుట మంచాలపై పడుకుని ఉన్నారు. ఒకసారిగా పెద్ద శబ్దం వచ్చి విద్యుత్ స్తంభం విరిగిపడడంతో భయభ్రాంతులకు గురైన భార్యాభర్తలు లేచి పరుగులు తీశారు. అప్పటికే వారిపై కారు పగిలిన అద్దాలు ,విరిగిన విధిస్తంభ ం పక్కన ఏర్పాటు చేసి ఉన్న వ్యాపార సంస్థ బోర్డు వచ్చి మంచాల పై పడ్డాయి. విద్యుత్ స్థంభవిరిగిపడడంతో ఆ చుట్టుపక్కల ప్రజలు భయాందోళన గురి అయ్యారు . సమాచారం అందుకున్న కొమరోలు ఎస్సై నాగరాజు సంఘటన చేరుకొని డ్రైవర్ అదుపులోకి తీసుకుని కారును పోలీస్ స్టేషన్ కు తరలించారు .కార్ డ్రైవర్ పై డ్రంక్ అండ్ డ్రైవ్ కింద కేసు నమోదు చేశామని ఎస్ఐ నాగరాజు తెలిపారు. కాగా విద్యుత్ శాఖ సిబ్బంది హుటాహుటిన సంఘటన చేరుకుని ఇది సరఫరా నిలిపివేసి విరిగిపడిన విద్యుత్ స్తంభానికి ఉన్న తీగలను తొలగించి, ఆ పక్కనే ఉన్న మరొక విదస్తంభానికి అమర్చి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. కారు డ్రైవర్ కాశి నిర్లక్ష్యం వల్లనే కారు విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టిందని అదృష్టవశాత్తుతాము ప్రమాదం నుండి బయటపడి ప్రాణాలను కాపాడుకుందామని చిరు వ్యాపారి ఓబయ్య ఆయన భార్య మేరెమ్మ తో పాటు చుట్టుపక్కల ప్రజలు తెలిపారు.

# ఆకట్టుకున్న ప్రకాశం జిల్లా డీఈఓ కిరణ్ కుమార్ గీసిన మరో చిత్రం

మొన్న మహాశివరాత్రి సందర్భంగా మహాశివుని చిత్రం గీసి అభినందనలు పొందిన డీఈవో కిరణ్ కుమార్.

నేడు రంజాన్ పండుగ సందర్భాన్ని పురస్కరించుకొని మరో చిత్రాన్ని సృష్టించి అద్భుతమని అనిపించుకున్న కిరణ్ కుమార్.

అల్లినగరం హెడ్మాస్టర్ దాసరి గురుస్వామి తో పాటు పలువురు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తెలుపుతున్న అభినందనలు.




**కొమరోలు పెన్ పవర్ మార్చి 31**

ప్రకాశం జిల్లా విద్యాశాఖ అధికారి కిరణ్ కుమార్ తనదైన శైలిలో సందర్భాన్ని బట్టి చిత్రాలు గీస్తూ పలువురితో అభినందనలు పొందుతున్నారు. తన విధి నిర్వహణలో బిజీబిజీగా ఉంటూనే పండుగలను పురస్కరించుకొని చిత్రాలు గీయడం అభినందనీయం. మహాశివరాత్రి పర్వదినని పురస్కరించుకొని డిఇఓ కిరణ్ కుమార్ తీసిన మహా శివుని చిత్రం పలువుని ఆకర్షించింది .దీనితో జిల్లాలోని పలువురు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యావేత్తలు డీఈఓ కిరణ్ కుమార్ లోని చిత్రకళను ప్రశంసిస్తూ ఆయనను అభినందించారు.కాగా సోమవారం జరిగిన రంజాన్ పండుగ సందర్భాన్ని పురస్కరించుకొని డీఈఓ కిరణ్ కుమార్ బాపు గీసిన బొమ్మను తలపిస్తూ ఇద్దరు ముస్లిం వ్యక్తులు ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ తెలుపుకుంటున్న ఒక అందమైన ఆకర్షణీయమైన చిత్రాన్ని గీశారు ఆ చిత్రం ప్రసార మాధ్యమాల్లో వైరల్ కావడంతో ఆ చిత్రాన్ని చూసిన అల్లినగరం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామితో పాటు జిల్లాలోని పలువురు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యావేత్తలు కిరణ్ కుమార్ ను అభినందించారు. మతసామరస్యాన్ని పాటిస్తూ పండుగల ప్రాధాన్యత ఉట్టిపడే విధంగా చిత్రాలు గీస్తూ పలువురిని ఆకర్షిస్తూ అభినందనలు పొందుతున్న జిల్లా విద్యాశాఖ అధికారి కిరణ్ కుమార్ అభినందనీయులు. ఇలాంటి కళాకారులను ప్రోత్సహించవలసిన అవసరం అందరిపై ఉన్నదనేది అక్షర సత్యం .హ్యాట్సాఫ్ ప్రకాశం జిల్లా విద్యాశాఖ అధికారి కిరణ్ కుమార్.

# రంజాన్ నమాజుల సందర్భంగా ఈద్గాలను పర్యవేక్షించిన గిద్దలూరు రూరల్ సీఐ రామకోటయ్య

**కొమరోలు పెన్ పవర్ మార్చి 31**

ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఐపీఎస్ ఆదేశాలతో గిద్దలూరు రూరల్ సీఐ జే రామకోటయ్య సోమవారం కొమరోలు మండలంలోని పలు గ్రామాలలో గల ఈద్గాలను సందర్శించి పర్యవేక్షించారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని కొమరోలు మండలంలోని పలు గ్రామాలలో సోమవారం గ్రామాల వెలుపలగల ఈద్గాల వద్ద ప్రత్యేక నమాజు కార్యక్రమాలు నిర్వహించారు .ఆ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, ఘర్షణలు, ఉద్రిక్తతలు జరగకుండా ఉండేందుకు వీలుగా గిద్దలూరు రూరల్ సీఐ జే రామకోటయ్య ఈద్గాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని గిద్దలూరు సర్కిల్ పరిధిలోని ఎస్ఐలను ఆదేశించారు. ఆ మేరకు గిద్దలూరు సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు తమ పోలీస్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలలోని ఈద్గాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి స్వయంగా పర్యవేక్షించారు. అందులో భాగంగా కొమరోలు మండలంలో కొమరోలు, అల్లినగరం, రెడ్డి చర్ల ,రాజుపాలెం, నల్లగుంట్ల తదితర గ్రామాలలోని ఈద్గాలలో జరిగిన ప్రత్యేక నమాజు కార్యక్రమాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కొమరోలు ఎస్సై జే. నాగరాజు గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి పర్యవేక్షించారు .కాక గిద్దలూరు రూరల్ సీఐ రామకోటయ్య సోమవారం కొమరోలు తోపాటు పలు గ్రామాలలోని ఈద్గాలను సందర్శించి పర్యవేక్షించారు .ఆ సందర్భంగా బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. కాగా పలువురు ముస్లిం సోదరులతో కరచాలనం చేసి ఈద్ ముబారక్ తెలియజేశారు. కొమరోలు మండలం తోపాటు గిద్దలూరు సర్కిల్లోని అన్ని గ్రామాలలో రంజాన్ పర్వదిన వేడుకలు ప్రశాంత వాతావరణంలో ముగియటం పట్ల గిద్దలూరు రూరల్ సీఐ రామకోటయ్య, కొమరోలు ఎస్సై నాగరాజు సంతృప్తి వ్యక్తం చేసి ముస్లింలను అభినందించారు.



# జన్మభూమి అప్ డేటెడ్ వెర్షన్ 4: మాజీమంత్రి ప్రత్తిపాటి

గతంలో చంద్రబాబు ప్రవేశపెట్టిన జన్మభూమి గ్రామాల రూపురేఖలు మార్చింది : ప్రత్తిపాటి.

ఇప్పుడు ఆయన ఆలోచన నుంచి పుట్టిన 4 దేశానికే మార్గదర్శకంగా నిలవనుంది : ప్రత్తిపాటి.

4 ప్రకటనతో వైసీపీలో వణుకు మొదలైంది, ఆచరణలోకి వచ్చి, పేదల జీవితాలు మారితే తమకు ఓట్లు రావన్నదే ఆ పార్టీ భయం : పుల్లారావు

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మార్చి 31 :**

చిలకలూరిపేట : తెలుగు సంవత్సరాది ఉగాది నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు %ఆ%4 విధానానికి శ్రీకారం చుట్టడం రాష్ట్రంలోని పేద కుటుంబాలకు వరమనే చెప్పాలి. ఇలాంటి విభిన్నమైన పథకాలు, కార్యక్రమాలను ప్రజలకు అందించడంలో చంద్రబాబు తనకు తానే సాటిగా నిలుస్తారు. 1999లో సమైక్య రాష్ట్ర సీఎంగా ఆయన ప్రకటించిన జన్మభూమి, 2014లో గ్రామాల దత్తత స్వీకారం కార్యక్రమాలు విజయవంతంగా అమలయ్యాయి. జన్మభూమి పథకం ప్రజల్లోకి బాగా చొచ్చుకెళ్లింది. తమ జీవితాలను బాగుచేసిన గ్రామాలు, ప్రాంతాల రుణం తీర్చుకోవడానికి ప్రవాసాంధ్రులు, పారిశ్రామికవేత్తలు, ఎంతోమంది ధనవంతులు ఉత్సాహంగా జన్మభూమిలో భాగస్వాములయ్యారు. ఆనాటి జన్మభూమి పథకం అప్ డేటెడ్ వెర్షనే %ఆ%4. గతంలో జన్మభూమి పథకంతో గ్రామాలు కొత్తరూపు సంతరించుకున్నాయి. ప్రభుత్వ తోడ్పాటు, దాతల సహకారంతో మంచినీటి కేంద్రాలు, పాఠశాలలు, కమ్యూనిటీ భవనాలు, రోడ్లు, డ్రైనేజ్ లు, ఓవర్ హెడ్ ట్యాంకులు, అంగన్ వాడీ కేంద్రాలు, వీధిదీపాల ఏర్పాటు వంటి వాటితో పల్లెల్లో అభివృద్ధి పరుగులు పెట్టింది. గ్రామాల దత్తత కార్యక్రమం కూడా ప్రజల మనసులు గెలుచుకుంది. తాను ప్రకటించిన పథకంలో తానే భాగస్వామిగా మారి. నాటి సీఎం హోదాలో చంద్రబాబు విశాఖ జిల్లాలోని ఏజెన్సీ గ్రామం పెదలబుడును దత్తత తీసుకున్నారు. ఆయన సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ ఛైర్మన్ భువనేశ్వరి తన తల్లి సొంతూరు కొమరవోలును, నారా లోకేశ్ ఎన్టీ ఆర్ స్వగ్రామమైన నిమ్మకూరును దత్తత తీసుకున్నారు. వారిబాటలో ఎంతోమంది ప్రముఖులు, రాజకీయ నాయకలు తమకు నచ్చిన గ్రామాల పురోగతికి కృషిచేశారు. పేర్లు, డబ్బు పిచ్చితో గత ప్రభుత్వం పల్లెల్లో అభివృద్ధి ఆనవాళ్లే లేకుండా చేసింది. తాజాగా చంద్రబాబు



నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రకటించిన %ఆ%4 ఆ పథకాలకు నూతన రూపమనే చెప్పాలి. టీడీపీ ప్రభుత్వంలో గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. రాష్ట్ర నాయకత్వం బాటలోనే నడిచిన గ్రామ, మండల వైసీపీ నేతలు తమస్వార్థ ప్రయోజనాలకోసం పల్లెల్లో అభివృద్ధి ఆనవాళ్లే లేకుండా చేశారు. డబ్బు, పేర్ల పిచ్చితో ప్రజలకు ఉపయోగపడే భవనాలు, వ్యవస్థల్ని పూర్తిగా నీరుగార్చారు. వైసీపీ ప్రభుత్వ అవినీతి, అనాలోచిత విధానాలతో కళతప్పిన గ్రామాల్ని, బీదరికంతో మగ్గుతున్న కుటుంబాలను తిరిగి గాడిలో పెట్టాలన్న సదాశయంతోనే చంద్రబాబు %ఆ%4. ప్రకటించారు.

సంపన్నుల సాయం, ఔదార్యంతో.. పేదకుటుంబాల్లో కొత్త వెలుగులు రానున్నాయి.. అమరావతి వేదికగా ముఖ్యమంత్రి %ఆ%4 కు కార్యరూపం ఇవ్వడం, లబ్ధిపొందే పేదల కుటుంబాలను బంగారు కుటుంబాలని, సేవకులు, దాతల్ని మార్గదర్శకులని చెప్పడం ద్వారా తన ఆలోచన ఏమిటో, దాని ఫలితాలు ఎలా ఉంటాయో స్పష్టంగా వెల్లడించారు. సంపన్నుల సాయం ఔదార్యంతో, సమాజంలోని అట్టడుగు వర్గాలు ఆర్థికంగా బలపడేలా చేస్తామని ఉగాది పర్వదినాన ఆయనచేసిన ప్రకటన, పేద బడుగు, బలహీన వర్గాల కుటుంబాల్లో సంతోషం నింపింది. ఇప్పటికే రాష్ట్రంలోని 40లక్షల కుటుంబాలను ప్రభుత్వం %ఆ%4 కు అరతకలిగినవిగా గుర్తించింది. ప్రభుత్వం నేరుగా ఆయా కుటుంబాలతో అనుసంధానం కాకుండా, లబ్ధిదారులకు, సంపన్నవర్గాలకు మధ్య వారధిగా ఉండి పర్యవేక్షిస్తుంది. తద్వారా దాతలకు, లబ్ధిదారులకు సంతృప్తి కలిగేలా %ఆ%4ను అమలుచేస్తుంది. ఈ ప్రక్రియలో ప్రభుత్వం నుంచి ఎవరిపై ఎలాంటి ఒత్తిడి లేకపోవడం మరో ఉపయోగం. కుటుంబాలు, దాతలు వారికైవారే స్వచ్ఛందంగా, మనస్ఫూర్తిగా %ఆ%4లో భాగస్వాములై, తమ జీవితాలకు సార్థకత చేకూర్చుకోవచ్చు.

**4 విధానం విజయవంతమై ఓట్లు రావని గ్రహించే వైసీపీ విమర్శలు..**

4 విధానం విజయవంతమవుతుంది.. ఆ పై పేద కుటుంబాలు తాము విసిరే ఓట్ల వలలో చిక్కుకోరనే భయంతో జగన్ అండ్ కో తమ నోటికి పనిచెప్పారు. ప్రపంచం మొత్తం అభిమానించే నాయకత్వ లక్షణాలు, దూరదృష్టి ఉన్న నాయకుడిని, ఆయన ఆలోచనల్ని తప్పు పట్టడం తప్ప, వైసీపీనేతలకు మరేమీ తెలియదని ప్రజలకు కూడా అర్థమైంది. వైసీపీ విమర్శలు ఒక రకంగా పేదల జీవితాలు మార్చే %ఆ%4 విధానానికి తగిన ప్రచారం కల్పిస్తాయి అని ప్రత్తిపాటి ఒక ప్రకటనలో తెలిపారు.

## బుర్రాకు ఘన సన్మానం





**కందుకూరు పెన్ పవర్,మార్చి 31**

కందుకూరు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా ఎంప్లాయిస్ పెన్షనర్స్ వింగ్ అధ్యక్షులుగా నియమితులైనటువంటి మర్లపాటి ఆదామ్ మాజీ శాసన సభ్యులు,కందుకూరు నియోజకవర్గం వైస్సార్సీపీ ఇంచార్జ్ బుర్రా మధు సూదన్ యాదవ్ ని కలిసి ఈ అవకాశం కల్పించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ దృశ్యాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తోకల కొండయ్య, ముప్పవరపు కిషోర్, అప్పనబోయిన రాజేష్, గంగిరెడ్డి, మాధవరెడ్డి, గోపి తదితర వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కావూరి శ్రీనివాస్ రెడ్డిని సన్మానించిన.. అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 31:**

బాపట్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ గా నియమితులైన కావూరి శ్రీనివాస్ రెడ్డిని అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్, జనసేన ఉమ్మడి జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి, జనసేన నాయకులతో కలిసి పులాబుకే ఇచ్చిశుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుత్స్మూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం కష్టపడిన ప్రతి ఒక్కరిని గుర్తుపెట్టుకుని వారికి సముచిత స్థానం కల్పిస్తున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రిని డిప్యూటీ సీఎం స్థానిక ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ కు అభినందనలు తెలియజేశారు.... కోటమి ప్రభుత్వంతో రాష్ట్ర అభివృద్ధి సాధిస్తుందనటానికి ఇదొక నిర్వచనం అని కష్టపడిన కార్యకర్తను ప్రభుత్వం గుర్తిస్తుందని అన్నారు... బాపట్ల ప్రాంతం మరింత అభివృద్ధి సాధించాలని వారు ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో కర్లపాలెం మండల అధ్యక్షుడు గోట్టిపాటి శ్రీకృష్ణ, బాపట్ల టౌన్ నాయకులు కారుమూరి అంజనేష్, గరిగంటి శ్రీనివాసరావు, మదసాని బాలాజీ, సైనా రాంబాబు తిరుమలశెట్టి సాగర్, కామిశెట్టి సాయి , పెద్ది నాగు, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ చట్ట సవరణ బిల్లు ను వెనక్కి తీసుకోవాలి - ముస్లిం సంఘాల డిమాండ్

**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మార్చి 31**

కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లు ను వెనక్కు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం వక్ఫ్ చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముస్లింలకు అండగా ఉంటానని చెప్పిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని ముస్లిం ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం రంజాన్ ఈద్ నమాజ్ అనంతరం ముస్లింలు చేతులకు నల్ల రిబ్బన్ కట్టుకుని స్థానిక మౌలానా అబుల్ కలాం ఆజాద్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. గత పార్లమెంటులో వక్ఫ్ చట్ట సవరణ జాయింట్ పార్లమెంటరీ కమిటీ ని నియమిస్తూ సవరణలపై అభ్యంతరాలు అభిప్రాయాలు సేకరించి ప్రజాస్వామ్యబద్ధంగా పార్లమెంటుకు ప్రజల, ప్రజా సంఘాల అభిప్రాయాలను సమర్పించవలసిన జెపిసి ఏకపక్ష ధోరణితో ప్రజల అభిప్రాయాలను, ప్రతిపక్ష పార్టీల అభిప్రాయాలను, అభిప్రాయాలను పక్కనపెట్టి తమ ఏకపక్ష విధానాల తో వక్ఫ్ చట్ట సవరణ ప్రతిపాదనలు పంపడం, కేంద్ర ప్రభుత్వం అనుకున్నదే అమలు జరుపుకునేలా చేసుకున్నదని దీనికి, రాష్ట్ర ప్రభుత్వం వక్ఫ్ చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేయాలని

కోరారు. గతంలో అనేక సందర్భాలలో ముఖ్యమంత్రి శ నారా చంద్రబాబునాయుడు ముస్లిం సమాజానికి తానెప్పుడూ అండగా ఉంటానని వాగ్దానం చేసి ఉన్నారని, ఇప్పుడు ముస్లిం సమాజానికి చంద్ర బాబు అండ అవసరం ఉందని రాష్ట్ర ప్రభుత్వం ముస్లింల పక్షాన ఆలోచించి వక్ఫ్ సవరణ బిల్లు ను వ్యతిరేకించాలని కోరారు. రాజ్యసభలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం బిల్లు ను వ్యతిరేకిస్తే చంద్ర బాబు దేశంలో ఉన్న ముస్లింలందరికీ గొప్ప మేలు చేసిన వారవుతారని కాబట్టి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి మొత్తం ముస్లిం సమాజం తరపున అభ్యర్థిస్తున్నామని

**ముస్లిం ప్రజాసంఘాల నాయకులు చెప్పారు..:** వక్ఫ్ కౌన్సిల్ బోర్డులో ముస్లిం యే తరులను సభ్యులుగా చేర్చడం ,వక్ఫ్ ఆస్తుల ను సర్వే కమిషన్ కు బదులుగా, కలెక్టర్ సర్వే చేసేందుకు వీలు కల్పించడం,వక్ఫ్ ట్రిబునల్ నిర్ణయాలను హైకోర్టులో సవాలు చేసేందుకు అనుమతించడం వంటి కీలక మార్పులను బిల్లులో ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. వక్ఫ్ ఆస్తులను ఉపయోగిస్తున్న వారి విషయంలో జోక్యం చేసుకోకూడదు అని అనడం అంటే ఆక్రమణదారులను రక్షణ కల్పించడమే తప్ప మరొకటి కాదని ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు. వక్ఫ్ భూములు, ఆస్తులు ఏ సామాజిక వర్గం కోసమైతే ఇవ్వబడ్డాయో, ఆ సామాజిక వర్గానికి తీరని నష్టం చేయడమే అని ఆవేదన వ్యక్తం చేశారు. జుయింట్ పార్లమెంటరీ కమిటీ లో గల సభ్యుల అభిప్రాయాలను పరిగణంలోకి తీసుకోకుండా ఎన్ డి ఏ కూటమి సభ్యుల ప్రతిపాదనలు ఆమోదించడం, ద్వారా రాజ్యాంగాన్ని , ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ హక్కులను ఉద్దేశపూర్వకంగానే, ఉల్లంఘించారని సీనియర్ ముస్లీమ్ నాయకులు సయ్యద్ సర్దార్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్టసవరణ కావడం ద్వారా ముస్లిం మైనార్టీల ,ఆ సామాజిక తరగతుల విద్య, ఉపాధి ,ఉద్యోగ ,ధార్మిక కార్యక్రమాలను, వారి అభివృద్ధిని అడ్డుకోవడమే అని అన్నారు. రాజ్యాంగ సవరణల ద్వారా, నియంతృత్వ పాలన శాశ్వతపరచుకోవాలని తపన తప్ప దేశ ప్రజలకు శ్రేయస్కరమైన పాలన అందించాలని ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదని వారన్నారు. దేశ ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను స్వేచ్ఛను హాని కలిగించే చట్టాల వల్ల రాజ్యాంగ మూల స్వభావమే మార్పుకు గురవుతుందని. రాజ్యాంగాన్ని దేశ ప్రజల హక్కులను ప్రజలే ఐక్యంగా ఉద్యమించి కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ముస్లిం హక్కులను కాపాడుకోవాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సంఘాల నాయకులు, నాయకులు పఠాన్ కరిముల్లా ఖాన్, అడ్వకేట్ షేక్ కరిముల్లా, షేక్ మహమ్మద్ రఫీ, ధార్మిక నాయకులు టివిఎస్ జిలాని, షేక్ గౌస్ బాషా, పఠాన్ హసన్ ఖాన్, షేక్ అబుల్ రవూఫ్, షేక్ రహమాన్,తదితరులు పాల్గొన్నారు.

## వక్ బోర్డు భూముల సవరణ బిల్లుకు దేశ వ్యాప్త వ్యతిరేకంగా ముస్లిం సోదరులు నిరసన గళం



పెన్ పవర్,మార్చి 31, అద్దంకి : కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వక్ బోర్డ్ భూములు పై తెచ్చిన చట్టాలను వెంటనే ఉపసంహరించు కోవాలని ఎం సి పి ఐ యు పల్నాడు జిల్లా కార్యదర్శి షేక్ మొహిద్దిన్ భాష (రెడ్ బాష), అన్నారు.అద్దంకి నియోజకవర్గం లోని సంతమాగులూరు మండలంలోని కొమ్మలపాడు గ్రామంలో సోమవారం నిర్వహించిన వక్ బోర్డుల భూములను పరిరక్షించే కునే విధంగా కొమ్మలపాడు, ఏల్చూరు, కొప్పరం గ్రామాలలో వక్ బోర్డు భూములను పరిరక్షించుకునే విధంగా కొమ్మలపాడు ఈద్గా నుండి గ్రామం చివర మక్కెనవారిపాలెం సరి హద్దు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎం సి పి ఐ యు పల్నాడు జిల్లా కార్యదర్శి షేక్ మొహిద్దిన్ భాష (రెడ్ బాష) మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వక్ బోర్డ్ భూములు పై తెచ్చిన చట్టాలను వెంటనే ఉపసంహరించు కోవాలన్నారు. దేశవ్యాప్తంగా రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గాల నుండి తమ నిరసన గళాన్ని ముస్లిం సమాజంతో పాటు వివిధ వర్గాల వారు దీనిని వ్యతిరేకించాలని రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నటువంటి ఎంపీలు ముస్లింలకు న్యాయం చేసే విధంగా కేంద్రంలోని బిజెపి పార్టీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తమ గళాన్ని విప్పి ముస్లింలను ఆదుకోవాలని ఎం సి పి ఐ యు కార్యదర్శి అన్నారు. ఈ దేశం స్వాతంత్ర్యం కోసం ముస్లింలు ఎంతోమంది ప్రాణ త్యాగాలు చేశారన్నారు. కులాల మధ్య మతాల మధ్య చిచ్చులు పెడుతూ ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొడుతూ పబ్బం గడుపుకుంటుందని, భారతదేశంలోని సమాజం ప్రతి ఒక్కరు గమనించి ప్రాంతీయ విద్వేషాలను మతాల మధ్య వైషమ్యాలను విడనాడి ప్రతి ఒక్కరూ సంఘటితమై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని తరిమికొట్టే విధంగా ప్రతి ఒక్కరు నడింబిగించవలసిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రతి ఒక్కరూ భారతదేశంలోని ప్రతి పౌరుడు దీనిని గమనించుకొని విద్యావేత్తలు, మేధావులు సైతం దీనిని ముక్తకంఠంతో ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బజ్జి గారి ఖాదర్ మస్తాన్, పిట్టమల్ల మౌలాలి, పిట్ట మల్ల కాసిం,కొమ్మరవల్లి బుజ్జి, మొహతాద్ భాష, శంషుద్దీన్,హాఫీజ్ కాలేశా గారి దరియా హుస్సేన్,గోమ్మరవల్లి మీరా సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## పెడన పట్టణంలోని రంజాన్ పర్వదిన వేడుకల్లో పాల్గొన్న- కాగిత కృష్ణ ప్రసాద్..!







**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, 31:**

ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ చెప్పిన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ తమ మతసాంప్రదాయం ప్రకారం, కృష్ణ ప్రసాద్ ని సత్కరించిన మైనార్టీ పెద్దలు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ అల్లాహ్ ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. కఠినమైన ఉపవాస దీక్షల ద్వారా క్రమ శిక్షణ ఏర్పడుతుందన్నారు. సర్వమత సారం ఒక్కటేనని, మనుషులంతా సోదర భావంతో ఉండాలని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ తెలిపారు.పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు సోదరభావం పెంపుతో పాటు మతసామరస్యానికి ప్రతీక అని పెడన శాసనసభ్యులు శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తేనేటి విందు కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ఇంటూరి





**కందుకూరు పెన్ పవర్, మార్చి 31:**

రంజాన్ పండుగ సందర్భంగా పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు షేక్ సలాం ఆహ్వానం మేరకు వారి ఇంటి వద్ద జరిగిన తేనేటి విందు కార్యక్రమానికి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హాజరయ్యారు. ముందుగా సలాం కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ మాజీ టిడిపి అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉన్నం వీరాస్వామి, చిలకపాటి మధుబాబు, బెజవాడ ప్రసాద్ వడ్డెళ్ళ రవిచంద్ర, ముచ్చు శ్రీనివాసరావు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## 30 పోలీస్ యాక్ట్ గడువు పొడిగింపు

**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 31**

శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఒంగోలు సబ్ డివిజన్ పరిధిలో ఏప్రిల్ 01 నుండి 30 వ తేదీ వరకు 30 పోలీస్ యాక్టు అమల్లో ఉంటుందని ఒంగోలు డిఎస్పీ రాయపాటి. శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రజా సంఘాలు, యూనియన్లు, రాజకీయ పార్టీలు, సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నా నిర్వహించేందుకు పోలీస్ ఉన్నతాధికారులు అనుమతి లేనిదే నిర్వహించరాదని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించిన యెడల వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని డిఎస్పీ తెలియజేశారు.

## తూము సుబ్బారావు ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ





**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మార్చి 31**

ఒంగోలు నగరం 27వ డివిజన్ నందు రంజాన్ పర్వదినం సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తూము సుబ్బారావు ఆధ్వర్యంలో 3 వేల మంది ముస్లిం సోదరులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఒంగోలు ఒకటవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వై.నాగరాజు మాట్లాడుతూ ముప్పయి రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షను చేపట్టడమే కాకుండా పేదలకు జకాత్ వంటి దానధర్మాలతో కొనసాగే రంజాన్ పండుగను ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని అన్నారు. ప్రేమ, కరుణ, త్యాగాలకు ప్రతిరూపమైన రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిన నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమములో తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు కొఠారు నాగేశ్వరరావు, మైనారిటీ కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ కఫిల్ భాషా, టిడిపి రాష్ట్ర నాయకులు పఠాన్ హనీఫ్ ఖాన్, క్లస్టర్ ఇన్-ఛార్జి పాలూరి వెంకటేశ్వరరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు పోతంశెట్టి దుర్గ, పప్పు శ్రీనివాసరావు, కొప్పురావూరి సురేష్, చీదెళ్ల ఉమ, జనసేన పార్టీ నాయకులు అడుసుమల్లి వెంకట్రావు, కుర్రా ప్రసాద్ బాబు, మద్దులూరి వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.





# కొన్నారు... రోడ్లపై వదిలేశారు

## రోడ్డుపై ఆవులు.. చోదకుల అవస్థలు





**కందుకూరు పెన్ పవర్, మార్చి 31**

పట్టణంలోని ప్రధాన రహదారులపై రాత్రిళ్లు ఆవులు తిష్ట వేస్తున్నాయి. రోడ్డుపై అడ్డంగా పడుకుంటుండటంతో వాహచన చోదకులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. ఏమ్రాతం అదుపు తప్పినా ప్రమాదం సంభవించే అవకాశం ఉంది. పట్టణంలోని ప్రధాన కూడళ్లు ఆర్టీసీ బస్టాండ్, కోవూరు రోడ్డు , ఉప్పు చెరువు పామూరు రోడ్డు ఇలా కొన్ని ప్రధాన కూడలిలో రహదారులపై తిష్ట. వేస్తున్నాయి.

**కొరవడిన మున్సిపల్ అధికారుల పర్యవేక్షణ...:** ఆవులు ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలిగిస్తున్నా మునిసిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. గతంలో ప్రమాదాలు సంభవించి చోదకులు గాయపడ్డారని, ఇప్పటికైనా స్పందించాలని కోరుతున్నారు.

**యజమానులు ఎవరు?**

అసలు ఈ పశువులకు యజమానులు ఎవరో తెలియడం లేదని స్థానికులు అంటున్నారు. పశువులను కోరడం రోడ్ల పైన వదిలేయడం యజమానులకు అలవాటుగా మారి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. తోపుడు బండ్లపై ఉండే పండ్లు, కూరగాయలను తిసివేస్తున్నాయని చిరువ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## పామూరులో ఘనంగా రంజాన్ ప్రార్థనలు

### వేలాదిగా ఈద్గాకు తరలివచ్చిన ముస్లిం సోదరులు -రంజాన్ ప్రార్థనల్లో పాల్గొన్న యారవ శ్రీనివాసులు.







**పామూరు,పెన్ పవర్,మార్చి31.**

పవిత్రమైన రంజాన్ పర్వదిన పండుగను పురస్కరించుకుని సోమవారం పెద్ద ఎత్తున ఈద్గా వద్ద ప్రార్థనలు జరిగాయి. పట్టణంలోని ముస్లింలు పెద్ద ఎత్తున ఈద్గా కు వేలాదిగా తరలివచ్చి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులు నిర్వహించిన రంజన్ ప్రత్యేక ప్రార్థనల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు యారవ శ్రీనివాసులు ముస్లిం సోదరులతో కలిసి నమాజ్ కార్యక్రమంలో పాల్గొని మత సౌహార్దాన్ని ప్రదర్శిస్తూ, అందరితో ఆధ్యాత్మికంగా కలిసిపోయారు. ముస్లిం సోదరులకు రంజాన్ ఈద్ ముబారక్ తెలియజేస్తూ ఒకరికొకరు ఆలింగనం చేసుకున్నారు. ఈ సందర్భంగా యారవ శ్రీనివాసులు ను పలువురు ప్రముఖులు ఈద్గా వద్ద ప్రత్యేకంగా కలుసుకున్నారు వారందరికీ యారవ శ్రీనివాసులు పండుగ శుభాకాంక్షలు స్వయంగా తెలియజేశారు. అనంతరం యారవ శ్రీనివాసులు మాట్లాడుతూ రంజాన్ అనేది త్యాగానికి, ఉపవాసానికి, దయా కరుణలకు ప్రతీక. ఈ పవిత్రమైన నెలలో మనం ఒకరికొకరం సహాయ సహకారాలు అందించుకోవాలి. మత, కుల, భాష భేదాలు లేకుండా మనం అన్నదమ్ములం. అందరూ శాంతిగా, ఆనందంగా ఉండే సమాజం మన లక్ష్యం. ముస్లిం సోదరులు కనిగిరి నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములై ఉండటం గర్వకారణం. మీ పండుగను మాతో పంచుకున్నందుకు ధన్యవాదాలు. రంజాన్ మీ జీవితాల్లో శాంతి, ఆనందం, అభివృద్ధిని తీసుకురావాలి అని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను యారవ శ్రీనివాసులు అన్నారు. అనంతరం ముస్లిం పెద్దలను కలుసుకుని రంజన్ ఈద్ ముబారక్ తేలిపారు.

## మాంటిస్సోరి ఆధ్వర్యంలో రంజాన్ సేవా కార్యక్రమం

**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మార్చి 31**

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఈద్గా లో సామూహిక ప్రార్థన ముగించుకొని వెళుతున్న ముస్లిం సోదరులకు మాంటిస్సోరి హై స్కూల్ ఆధ్వర్యంలో సోమవారం ఫ్రూట్స్ వితరణ చేయడం జరిగింది. సుమారు రెండు వేలమందికి వివిధ రకాల పండ్లు ఖర్జూరం మంచినీరు అందించారు. ఈ కార్యక్రమంలో మాంటిస్సోరి కరెస్పాండెంట్ ప్రకాష్ బాబు డైరెక్టర్ శబరీనాథ్, ప్రిన్సిపాల్స్ నూరుద్దీన్, నరేష్, రాజేష్ రవికిరణ్, మాంటిస్సోరి విద్యార్థులు పాల్గొన్నారు . ప్రతియేటా క్రమం తప్పకుండా ముస్లిం సోదరులకోసం చేసే ఈ కార్యక్రమాన్ని పెద్దలు షా ఇక్బాల్, న్యామతుల్లా తదితరులు అభినందించారు.




## మంచినీటి చలివేంద్రాన్ని ప్రారంభించిన సీఐ వెంకటేశ్వరరావు

**కందుకూరు పెన్ పవర్, మార్చి 31**


పట్టణం లో పెద్ద బజారు నందు ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం వద్ద పబ్బిశెట్టి వరదరాజ, నల్లమల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బోణాల శ్రీనివాస చక్రవర్తి తండ్రి చెంచు కిష్టయ్య జ్ఞాపకార్థం బోణాల శ్రీనివాస చక్రవర్తి కుటుంబ సభ్యులు మంచినీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ మంచినీటి చలివేంద్రాన్ని సీఐ వెంకటేశ్వరరావు చేతుల మీదుగా సోమవారం ఉదయం ప్రారంభించారు. అక్కడ విచ్చేసిన వారికి సీఐ వెంకటేశ్వరరావు చేతులమీదుగా మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజల దాహార్తి ని తీర్చడం ఓ మంచి కార్యక్రమమని అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కళ్ళు సేవా కార్యక్రమాల్లో ముందుండాలని సీఐ కోరారు. శ్రీనివాస చక్రవర్తి కుటుంబ సభ్యులను సిఐ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు, ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు కొత్తూరి సుధాకర్, ఆర్యవైశ్య కన్వీనర్ మురారిశెట్టి సుధీర్ కుమార్, ఇస్కాల సురేంద్ర, కంకణాల వెంకటేశ్వర్లు, తాతా లక్ష్మణ , చేదెళ్ల శ్రీనివాసులు, కోట కిషోర్,కాకుమాని ప్రవీణ్, అనుమాలశెట్టి శ్రీకాంత్, ఇస్కాల శ్రీనివాసులు, కొలపర్తి సురేంద్ర, కనుమర్లపూడి శివరామకృష్ణ, గుర్రం శ్రీనివాసులు , కీర్తి సెల్ శ్రీను సోదరులు, సురేష్ తదితర ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

పెన్ పవర్
గుంటూరు। బాపట్ల। పల్నాడు

# అంగరంగ వైభోగంగా మాజీ సైనికుల రాష్ట్ర స్థాయి నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం




**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి31:**

ఆంధ్ర ప్రదేశ్ మాజీ సైనికుల చరిత్రలో మొట్ట మొదటి సారి ఎన్నికల ద్వారా ఏర్పడిన రాష్ట్ర స్థాయి నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం విజయవాడలోని స్వాతంత్ర్య సమరయోధుల బిల్డింగ్ నందు రాష్ట్ర అడహక్ కమిటీ కన్వీనర్ కె గోవిందరావు సూచనల మేరకు గౌరవాధ్యక్షులు అన్నే రామారావు మరియు గౌరవ సలహాదారులు సుంకర శేషగిరిరావు ల సమక్షంలో జరపబడింది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘానికి మొదటి రాష్ట్ర అధ్యక్షులుగా తాండ్ర సాంబశివరావు (బాపట్ల), వైస్ ప్రెసిడెంట్ గా పట్నం విశ్వేశ్వర రావు(అనంతపురం), ప్రధాన కార్యదర్శి గా డాక్టర్ సూరెడ్డి శివకుమార్ (రాజమండ్రి), జాయింట్ సెక్రటరీ గా ఇళ్లా మన్మథ రావు(శ్రీకాకుళం) మరియు ట్రెజరర్ గా కే ఉమామహేశ్వర రావు (విజయవాడ) లు ప్రమాణం చేశారు. ఇక నుండీ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాజీ సైనికుల సమస్యలపై పోరాడటానికి మరియు మాజీ సైనికుల కు అందవలసిన సంక్షేమాన్ని అందేవిధంగా సరైన చర్యలు తీసుకోవటానికి నూతన రాష్ట్ర కమిటీ సిద్ధంగా ఉంటుంది అని రాష్ట్ర అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన తాండ్ర సాంబశివరావు తెలియ జేశారు. రాష్ట్ర స్థాయిలో ఎన్నికల ద్వారా పటిష్టమైన కమిటీ ఏర్పాటు కోసం అనుభవజ్ఞులు, మేధావులు మరియు సీనియర్ మాజీ సైనికులు పడ్డ శ్రమను వృధాగా పోనీయమని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో స్థానికంగా ఉన్న అన్ని అసోసియేషన్ లను బలోపేతం చేసుకుంటూ అటు ప్రభుత్వానికి, ప్రభుత్వ అధికారులకు ఇటు మాజీ సైనికుల కు వారధిగా కూడా పని చేస్తూ ప్రతి విషయంలోనూ మాజీ సైనికుల కుటుంబ సభ్యులకు అండగా ఉంటాము అని హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు అడహక్ కమిటీ కన్వీనర్ గా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించిన కె గోవిందరావు సహా సీనియర్ సభ్యులు అందరికీ అధ్యక్షులు తాండ్ర ఆధ్వర్యంలో ధన్యవాదాల తీర్మానం చేశారు. అనంతరం నూతన కమిటీ సభ్యులకు ఎన్నిక ధ్రువీకరణ పత్రాలను అందించారు. కార్పొరేషన్ ఏర్పాటు కు అంగీకరించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు రాష్ట్ర మంత్రి వర్యులు లోకేష్ బాబు లకు నూతన కమిటీ ధన్యవాదాలు తెలియ జేసి, మాజీ సైనికుల సంక్షేమం కోసం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంతో మమేకమై పని చేయుటకు సిద్ధంగా ఉంటాము అని రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తెలియ జేశారు. నూతన కమిటీ సభ్యులను పలు జిల్లాల మాజీ సైనికులు ఘనంగా సన్మానించారు. అంతిమంగా జాతీయ గీతాన్ని ఆలపించి భారత మాతకు జేజేలు పలికారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల నుండి మాజీ సైనికులు పాల్గొన్నారు.




# చలివేంద్రాన్ని ప్రారంభించిన జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ..!




**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, మార్చి,31:**

మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని 49వ డివిజన్ వాసవి భవన్ వద్ద జనసేన పార్టీ డివిజన్ ఇంచార్జ్ వడ్డీ చిరంజీవి కుమార్ ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని బండి రామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో పలుచోట్ల చలివేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని బండి రామకృష్ణ పిలుపునిచ్చారు. అన్నపూర్ణాదేవిగా ప్రసిద్ధి గాంచిన మహనీయురాలు డొక్కా సీతమ్మ జ్ఞాపకార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం శుభ సూచకమని అన్నారు. డొక్కా సీతమ్మ అడిగినవారికి లేదనకుండా నిత్య అన్నదానం చేస్తూ అన్నపూర్ణాదేవిగా విశ్వ వ్యాప్తంగా కీర్తి పొందారని అన్నారు. మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టి ప్రభుత్వం తగిన రీతిలో గౌరవించిందని అన్నారు. స్వచ్ఛంద సంస్థలు మానవతావాదులురహదారుల వెంట ప్రయాణికులకు పాదచారులకు వాహనదారులకు త్రాగునీరు అందుబాటు కొరకు చలివేంద్రాలను ఏర్పాటు చేసి త్రాగునీరును అందుబాటులో ఉంచాలని తెలిపారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని పశు పక్షాదులకు నీటిని అందించి కాపాడుకోవాలని రానున్న వేసవి ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని వృద్ధులు చిన్న పిల్లలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు గడ్డంరాజు, వంపుగడవల చౌదరి,పినిశెట్టి వేణు,ఉడుముల బుజ్జి,పినిశెట్టి కుమారి,తోట రాజేష్,ఊచ చంటి,బండి కరుణాకర్,రామినాయుడు దేవనూరివీరబాబు, ఎరువ శ్రీనివాస్,మోకా రవి,గణేశన్ రామారావు,వడ్డీ నాగేంద్రబాబు,సాతులూరి నాంచారయ్య,యాదర శ్రీనివాస్,లగని సుబ్బారావు,మంత్రి పృధ్వీ, కొల్వే పల్లి గణేశ్, జనసేన బిజెపి టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# వేటపాలెంలో ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు







**వేటపాలెం,పెన్ పవర్,మార్చ్ 31**

వేటపాలెం మండల వ్యాప్తంగా రంజాన్ పండుగ ఘనంగా నిర్వహించారు. పెద్ద మసీదు వద్ద సామూహిక ప్రాంతంలో నిర్వహించారు. చిన్న పెద్దలు ఒకరికొకరు అలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మత పెద్దలు రంజాన్ పండుగ విశిష్టతను వివరించారు. శాంతి, ప్రేమ, సహనానికి ప్రతీక అయినరంజాన్ పండుగ అని అన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన నిమిత్తం 904 మంది పోలీసులతో పటిష్ట బందోబస్త్

## సమయపాలన పాటిస్తూ బందోబస్తు విధులలో అప్రమత్తంగా ఉండాలి

## ప్రతి ఒక్కరూ తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలి

## విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోము -జిల్లా ఎస్పీ తుషార్ డూడి







**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 31:**

ముఖ్యమంత్రి జిల్లా పర్యటన నిమిత్తం మొత్తం 904 మంది పోలీసులతో పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేసామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. జిల్లా ఎస్పీ సోమవారం చిన్నగంజాం మండలం కొత్తగొల్లపాలెం గ్రామంలో బందోబస్తు విధులు నిర్వహించడానికి వచ్చిన పోలీసులకు; బ్రీఫింగ్ నిర్వహించారు. బందోబస్తు విధులను సెక్టార్ల వారీగా విభజించారు. మ్యాప్ ను చూపుతూ సంబంధిత సెక్టార్లలో పోలీస్ అధికారులు సిబ్బంది నిర్వహించవలసిన విధులు గురించి దిశ నిర్దేశం చేశారు. అనంతరం పోలీస్ అధికారులను సిబ్బందిని సెక్టార్ల వారీగా వారికి కేటాయించిన ప్రదేశాలలో వెళ్ళమని తెలిపి స్వయంగా సిఎం కాన్వాయ్ ట్రయల్ రన్ నిర్వహించి పూర్తిస్థాయి భద్రతా ఏర్పాట్లను ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేసేందుకు ఏప్రిల్ 1 వ తేది మంగళవారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిన్నగంజాం మండలం పెదగంజాం పంచాయతీ పరిధిలోని కొత్త గొల్లపాలెం గ్రామం కు విచ్చేయనున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి జిల్లా పర్యటన సందర్భంగా మొత్తం 904 మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీరిలో ఒకరు అడిషనల్ ఎస్పి, ఏడుగురు డిఎస్పీలు 27 మంది సిఐలు 67 మంది ఎస్సైలు ఉన్నారన్నారు. మొత్తం బందోబస్తు ను 11 సెక్టర్లుగా విభజించడం జరిగిందన్నారు. బందోబస్తు విధులు పాల్గొనే పోలీస్ అధికారులు, సిబ్బంది వారికి కేటాయించిన ప్రదేశాలలో అప్రమత్తంగా వ్యవహరిస్తూ సమర్ధవంతంగా విధులు నిర్వహించాలన్నారు.; సమయపాలన పాటిస్తూ నిర్దేశించిన సమయానికి విధులకు హాజరుగా ఉండాలన్నారు. హెలిప్యాడ్ వద్ద ప్రజా ప్రతినిధులను కలుస్తారని, అనంతరం లబ్ధిదారుల గృహాలకు వెళ్లి పెన్షన్లు పంపిణీ చేస్తారన్నారు. స్థానికంగా ఉన్న దేవాలయానికి వెళ్లి పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రజా వేదిక వద్దకు వస్తారని తెలిపారు. ఆ ప్రదేశాలలో విధులు నిర్వహించే పోలీసులు కాన్వాయ్ వచ్చే సమయంలో ఎంతో అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. హెలిప్యాడ్, సభా వేదిక వద్ద, పార్కింగ్ ప్రదేశాలలో, ట్రాఫిక్ దారి మళ్లించే ప్రదేశాలలో, ఇతర ముఖ్యమైన విధులు నిర్వహించే సంబంధిత అధికారులకు భద్రతాపరమైన అంశాలపై పలు సూచనలు తెలియజేశారు. రోప్ పార్టీ, రూఫ్ టాప్, ట్రాఫిక్ విధులు చాల కీలకమని ప్రతి క్షణం అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ప్రవేశ మార్గాలలో ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపాలన్నారు. సాధారణ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా; తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలకు సమయానికి నీరు, ఆహారం అందేవిధంగా చూసుకోవాలన్నారు. పోలీసు సిబ్బందికి;వాటర్ బాటిళ్లు (లేదా) ప్యాకెట్లు అందించాలని పోలీసు అధికారులకు సూచించారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించి ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చెయ్యాలని సూచించారు. బందోబస్తు విధులకు హాజరైన పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఏవైనా సమస్యలు, ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.; విధులలో అలసత్వం వహిస్తే ఉపేక్షించబోమని శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని;హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, బాపట్ల, చీరాల, రేపల్లె, సీసీఎస్ డిఎస్పీ లు రామాంజనేయులు, మోయిన్, శ్రీనివాసరావు, జగదీష్ నాయక్ లు, ఎస్.బి ఇన్స్పెక్టర్ నారాయణ, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# యూనిక్ మోటార్స్ షో రూమ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**కావలి పెన్ పవర్– మార్చి 31**

కావలి పట్టణం ముసునూరు ఆటో నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన యూనిక్ మోటార్స్ షో రూమ్ ను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి సోమవారం ప్రారంభించారు. వివిధ ఎలక్ట్రానిక్ స్కూటీ ల మోడల్స్ ను ఎమ్మెల్యే పరిశీలించారు. షో రూమ్ యజమానుల కోరిక మేరకు స్కూటీ ని నడిపారు. పొల్యూషన్ లేని ఎలక్ట్రానిక్ వాహనాలు నడిపి పర్యావరణాన్ని కాపాడవచ్చని ఎమ్మెల్యే తెలిపారు.



పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

## రంజాన్ పర్వదినం సందర్భంగా మదీనా మసీద్ లో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**కావలి పెన్ పవర్ -మార్చి 31.**

రంజాన్ పర్వదినం సందర్భంగా ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి సోమవారం కావలి పట్టణం రైల్వే రోడ్ ఉన్న జమియా మసీదు, వైకుంతపురం మదీనా మసీద్ లో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ముస్లిం సోదర, సోదరీమణులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రేమ, కరుణ, ఐకమత్యం సందేశాలతో సేవాతత్పరత, ఆధ్యాత్మికత వెల్లివిరిసే ఈద్ ఉల్ ఫితర్ పర్వదినం సందర్భంగా అల్లా కరుణా కటాక్షాలు అందరిపైన ఉండాలని ఆకాంక్షించారు.

## ప్రముఖ ఇంద్రజాలికులు మాధవరావుకు కళారత్న అవార్డు



**కావలి పెన్ పవర్– మార్చి 31**

కావలి పట్టణానికి చెందిన ప్రముఖ ఇంద్రజాలికులు వేములపాటి మాధవరావుకు ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పురస్కారం కళారత్న(హంస )అవార్డును రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు సాంస్కృతిక శాఖమాత్యులు కందుల దుర్గేష్ లు ఆదివారం ఉగాది కార్యక్రమంలో అందజేశారు. ఈ సందర్భంగా మాధవరావు తనను గుర్తించి అవార్డు అందజేసిన రాష్ట్ర ప్రభుత్వ సాంస్రృతిక శాఖకు, సహకరించిన శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేసారు.

## కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం..!

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, మార్చి,31:**

మచిలీపట్నం మండల కమిటీ ఆధ్వర్యంలో కెవిపిఎస్ మండల అధ్యక్షులు మిర్యాల ఆనంద్ బెనర్జీ అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమం లలో జిల్లా అధ్యక్షులు సిహెచ్ రాజేష్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో పెను సంచలనం సృష్టించిన పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతిపై అనేక అనుమానాలకు తావిస్తుందని మృతి పై సమగ్ర విచారణ జరపాలని ప్రజల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేయవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని కోరినారు రాష్ట్రంలో కొన్ని మత శక్తులు ప్రజల్లో అనైక్యతకు ప్రయత్నం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలని అలాంటి మతోన్మాద శక్తుల యెడల కఠినంగా వ్యవహరించాలని ప్రజలందరూ ఐక్యంగా ఉండి ఇలాంటి శక్తుల ఎడల అప్రమత్తంగా ఉండాలని ప్రవీణ్ కి సంతాపం తెలియజేస్తూ కుటుంబానికి సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో .ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఐసీయూ నాయకులు డి వాసు ఎల్ఐసి ఐసిఆర్ఏ నాయకులు పి నాగయ్య సిఐటియు పట్టణ కార్యదర్శి సిహెచ్ జయ రావు మహిళా సంఘం నాయకులు విజయలక్ష్మి చాందిని ప్రజానాట్యమండలి యువ కిషోర్ తదితరులుర్ఘు ప్రసంగించినారు కెవిపిఎస్ కమిటీ సభ్యులు భాను బాబురావు శరత్ బి రాజు సిఐటియు కార్యకర్తలు బిఎస్ఎన్ఎల్ నాయకులు పాల్గొన్నారు.




# ముస్లిం సోదరుల, అభివృద్ధి సంక్షేమానికి కృషి చేస్తా

### ఉదయగిరి కోటను పర్యాటక కేంద్రంగా రూపుదిద్దుతా.

### ఈద్గా మసీదులో రంజాన్ ఈద్ - ఉల్ - పీతర్ సమాజ్ ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే. కాకర్ల సురేష్.






**ఉదయగిరి పెన్ పవర్ మార్చి 31.**

ముస్లిం సోదరుల అభివృద్ధి సంక్షేమానికి కృషి చేస్తానని అదేవిధంగా ఉదయగిరి కోటను పర్యాటక కేంద్రంగా రూపుదిద్దుతానని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. సోమవారం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఉదయగిరిలోని ఈద్గా మసీదులో జరిగిన రంజాన్ ఈద్ – ఉల్ – పీతర్ సమాజ్ ప్రార్థనలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం ముస్లిం సోదరులను అలింగణం చేసుకొని రంజాన్ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్వమత ఐకమత్యం సద్భావన సర్వ మానవ సమతకు ప్రతీక రంజాన్ పర్వదినం అని తెలిపారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన రంజాన్ మాసం అంతా ముస్లిం సోదరులందరూ నెల రోజులపాటు నియమ నిష్టలతో కఠోర ఉపవాస దీక్షలతో అల్లాహ్ ఆరాధిస్తూ ఆధ్యాత్మిక జీవనం కొనసాగించడం గొప్ప విషయం అన్నారు. అల్లాహ్ రక్షణ కరుణ పొందుటకు రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తూ పేద ధనిక అన్న తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరు ఉన్నదానిలో ఎంతో కొంత సహాయం చేస్తూ సేవా దృక్పథాన్ని చాటుతూ రంజాన్ పండుగను జరుపుకుంటారన్నారు. రంజాన్ పర్వదినం లో ముస్లిం సోదరుల కుటుంబాలలో సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో వెల్లి విరియాలని అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని అందరూ ఐకమత్యంతో కుల మతాలకు అతీతంగా సోదర భావాలతో అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. అదేవిధంగా అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని, నా ముందు ఉన్న లక్ష్యాలను చేరుకుంటానని తెలిపారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రార్థనలకు వచ్చే ముస్లిం సోదరులందరికీ మజ్జిగ ప్యాకెట్లు, వాటర్ బాటిల్స్, శీతల పానీయాలను, కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా, ట్రస్ట్ చైర్మన్ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అందజేశారు. ఎస్ కే రియాజ్ నివాసంలో ఎమ్మెల్యే రంజాన్ విందును స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు కూటమి నేతలు, తదితరులు ఉన్నారు.

## రవిప్రకాష్‌కు "దీపం ఉగాది పురస్కారం "



**కావలి పెన్ పవర్ -మార్చి 31**

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, రాష్ట్ర పాలకమండలి సభ్యులు, కావలి శాఖ చైర్మన్ డాకారపు రవిప్రకాష్ " దీపం ఉగాది పురస్కారం " అందుకున్నారు. ఆదివారం విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం భవనంలో ఫోటోగ్రఫీ అకాడమీ అఫ్ ఇండియా, జిఆర్కే–పోలవరపు సాంస్రృతిక సమితి మరియు సుమతి అంతర్జాల తెలుగు మాసపత్రికల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన దీపం ఉగాది పురస్కారాల ప్రధానోత్సవ సభలో సామాజిక సేవ విభాగంలో రవిప్రకాష్ కు ఈ పురస్కారం, ఆంధ్రప్రదేశ్ సర్వోన్నత న్యాయస్థానం న్యాయమూర్తి డాక్టర్ కె మన్మధరావు, మాజీ పార్లమెంట్ సభ్యులు గోకరాజు గంగరాజు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పెనుగొండ లక్ష్మీనారాయణలు అందజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు, ప్రముఖ చరిత్ర పరిశోదకులు కొంపల్లి సుందర్ మాట్లాడుతూ, రెడ్ క్రాస్ ద్వారా రక్తకేంద్రం, తలసేమియా ఆసుపత్రి, మరణానంతర సేవలు, యోగ శిక్షణా కేంద్రం తదితర సేవలతో పాటు ప్రకృతి వైపరిత్య బాధితులకు 1999 ఒడిశా సూపర్ సైక్లోన్, 2001 గుజరాత్ భూకంపం, కర్నూల్, కేరళ, చెన్నై వరదలు, విశాఖపట్నం హుదూద్, శ్రీకాకుళం తిత్లీ తుఫాన్ బాధితులకు విశేష సేవలందించిన కావలి రెడ్ క్రాస్ బృందాలకు నాయకత్వం వహించిన రవిప్రకాష్ ను ఈ పురస్కారానికి ఎంపిక చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో దేశావ్యాప్తంగా వివిధ రంగాలలో కృషి చేసిన 34 మంది తెలుగువారికి ఉగాది పురస్కారాలు అందజేశారు. కార్యక్రమ నిర్వాహకులు తమ్మా శ్రీనివాసులు రెడ్డి, గోళ్ళ నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## బాపట్లలో టీచింగ్ హాస్పిటల్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్!

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 31:**

బాపట్ల: బాపట్లలో నిర్మాణం నిలిచిపోయిన టీచింగ్ హాస్పిటల్ పనులు త్వరలోనే పునఃప్రారంభమవుతున్నాయి. ఈ మేరకు ఆరోగ్య శాఖ మంత్రి ని కలసి హాస్పిటల్ నిర్మాణాన్ని పూర్తిచేయాలని కోరిన మా అభ్యర్థనకు సానుకూల స్పందన లభించింది. ఈ సందర్భంగా మంత్రి హామీ ఇస్తూ, ఒక సంవత్సరంలోగా పనులు తిరిగి ప్రారంభమవుతాయి అని తెలిపారు. బాపట్ల ప్రజల ఆరోగ్య భద్రతకు, వైద్య విద్యార్థులకు ఎంతో ప్రాముఖ్యత కలిగిన ఈ హాస్పిటల్ నిర్మాణం త్వరితగతిన పూర్తవాలని మేము ప్రభుత్వం ముందు విజ్ఞప్తి చేశాం. టీచింగ్ హాస్పిటల్ ప్రాధాన్యత ప్రాథమిక, ప్రత్యేక వైద్య సేవలు బాపట్ల ప్రజలకు అందుబాటులోకి వస్తాయి మెడికల్ విద్యార్థులకు శిక్షణ పరిశోధన అవకాశాలు పెరుగుతాయి . ఉద్యోగ అవకాశాలు పెరిగి స్థానిక యువతకు ఉపాధి లభిస్తుంది. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయి. ప్రభుత్వం నుంచి ఇచ్చిన హామీని వేగంగా అమలు చేయించాలని, హాస్పిటల్ నిర్మాణం త్వరగా పూర్తి చేసి ప్రజలకు



అందుబాటులోకి తేవాలని మేము నిరంతరం కృషి చేస్తాం. బాపట్ల ప్రజల ఆకాంక్షను నెరవేర్చడానికి మేము అంకితభావంతో పనిచేస్తూనే ఉంటాం యార్లగడ్డ లక్ష్మీ నారాయణ బీజేపీ బాపట్ల జిల్లాఅధ్యక్షులు.

## వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలతో ముస్లింల నిరసన



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మార్చి 31 :**

చిలకలూరిపేట : వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా సోమవారం నాడు చిలకలూరిపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఈద్గా ల వద్ద ముస్లిం మైనారిటీ ప్రజానీకం, ముస్లిం సంఘాలు నల్ల బ్యాడ్జిలతో శాంతియుత ర్యాలీ, నిరసనలు తెలిపాయి.సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ.. మైనారిటీల హక్కులకు ముప్పుగా భావించే వక్ఫ్ బోర్డు బిల్లుకు ప్రతిపాదిత సవరణలకు వ్యతిరేకంగా ఈ నిరసన చేపడుతున్నామని తెలిపారు. ఈ సవరణలు ముస్లింలను మాత్రమే కాకుండా ఇతర మైనారిటీ వర్గాలను కూడా ప్రభావితం చేస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిర్ణయాన్ని పునఃపరిశీలించి కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని వారు కూటమి ప్రభుత్వాన్ని కోరారు.

వక్ఫ్ బోర్డు గతంలో వక్ఫ్ సవరణ బిల్లు 2024ను వ్యతిరేకించింది, దీనిని ముస్లిం సమాజం, వక్ఫ్ సంస్థలను లక్ష్యంగా చేసుకునే "తిరోగమన చర్య"గా పేర్కొంది. ఈ బిల్లు వక్ఫ్ బోర్డు స్వయంప్రతిపత్తిని నాశనం చేస్తుందని, వక్ఫ్ ఆస్తులను ప్రభుత్వ నియంత్రణలోకి తీసుకువస్తుందని బోర్డు వాదించింది. నేడు నిరసన ఆంధ్ర ప్రదేశ్ లోని మైనారిటీ వర్గాల నుంచి ప్రతిపాదిత సవరణలపై కొనసాగుతున్న ఆందోళనలు, వ్యతిరేకతను హైలైట్ చేస్తుంది. ఇట్టి కార్యక్రమంలో మసీదు కమిటీ సభ్యులు , ముస్లిం మైనార్టీ ప్రజలు పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వ్యభిచార రాకెట్ పై ఈడీ గురి

**లక్నో, మార్చి 31, పెన్ పవర్ :** ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాకు చెందిన ఉజ్వల్ కిషోర్, అతని భార్య నీలు శ్రీవాస్తవ.. ఏకంగా వ్యభిచార రాకెట్ నడుపుతూ అడ్డంగా బుక్కయ్యారు. గత ఐదేళ్లుగా గుట్టుచప్పుడు కాకుండా.. తమ నివాసంలోనే ఈ దందాను నిర్వహిస్తున్న ఉజ్వల్ కిషోర్ జంట బాగోతాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్(ఈడీ) అధికారులు బహిర్గతం చేశారు. అసభ్యకర వీడియోలను ప్రసారం చేస్తూ డబ్బులు సంపాదిస్తున్న దంపతులను నోయిడా పోలీసులు అరెస్ట్ చేశారు.దేశ రాజధాని ఢిల్లీ శివారు నోయిడాలో మార్కెటింగ్, అడ్వర్‌టైజింగ్ రీసెర్చ్ పేరుతో తప్పుడు వివరాలను సృష్టించి డబ్బులను విదేశీ కంపెనీలకు తరలిస్తున్నారన్న సమాచారంతో ఈడీ అధికారులు.. దంపతుల నివాసంలో దాడులు చేశారు. దాంతో.. సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. సైప్రస్ దేశానికి చెందిన టెక్నియస్ లిమిటెడ్ అనే సంస్థతో ఈ జంటకు సంబంధాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అడల్ట్ ఎంటర్‌టైన్‌మెంట్ వెబ్‌సైట్‌లను నిర్వహిస్తున్నట్లు తేల్చారు. ఈడీ దాడుల్లో 15.66 కోట్ల రూపాయల అక్రమ విదేశీ నిధులను స్వాధీనం చేసుకున్నారు.ఇక.. ఈ జంట ఇచాటో డాట్ కమ్) పేరుతో ఒక పేజీని సృష్టించి, ఆకర్షణీయమైన జీతాలు ఇస్తామనే ప్రకటనలతో యువతులను అట్రాక్ట్ చేసి మోసం చేస్తున్నట్లు గుర్తించారు. ఢిల్లీ-ఎన్‌సిఆర్ ప్రాంతానికి చెందిన చాలామంది మహిళలు ఇలాంటి యాడ్స్‌తోనే ఆకర్షితులయ్యారని.. వారికి నెలకు లక్ష నుండి 2 లక్షల రూపాయల వరకు ఇస్తామని ఆశ చూపి వ్యభిచార కూపంలోకి దింపారని ఈడీ అధికారులు వెల్లడించారు. దాడి సమయంలో అక్కడే ఉన్న ముగ్గురు మహిళల నుంచి ఈడీ స్టేట్ మెంట్ రికార్డ్ చేసింది. ఈ దందా ద్వారా సంపాదించిన ఆదాయంలో 75 శాతం ఉంచుకుని.. 25 శాతం మాత్రమే మోడల్స్‌కు ఇస్తూ గుట్టుచప్పుడు కాకుండా దందా నడుపుతున్నారని ఈడీ అధికారులు తెలిపారు. ఈ రాకెట్ దందాలో వేలాదిమంది మహిళలు చిక్కుకుని ఉండొచ్చని అధికారులు భావిస్తున్నారు. ఇందుకు సంబంధించి ఈడీ అధికారులు పూర్తి స్థాయి దర్యాప్తు చేపట్టారు.

## నకిలీ బంగారాన్ని తాకట్టు పెట్టిన బురిడీ కొట్టిస్తున్న పొట్టి కళ్యాణ్

**మేడ్చల్ పెన్ పవర్:** మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధి గీత నగర్ రాఘవేంద్ర థియేటర్ ఎదురుగా ఉన్న జైన్ జువెలరీ షాపు యజమా అరవింద్ దగ్గర పొట్టి కళ్యాణ్ నకిలీ బంగారాన్ని తాకట్టు పెట్టి 18లక్షల రూపాయలు తీసుకున్నాడు. షాపు యజమాని ఆ బంగారాన్ని తీసుకొని ఫెడరల్ బ్యాంకు వెళ్లి ఆ బంగారాన్ని అక్కడ తాకట్టు పెట్టగా బ్యాంక్ సిబ్బంది బంగారాన్ని చూసి ఇది నకిలీ బంగారమని తేల్చేసారు. నేను మోసపోయానని షాపు యమజామని మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ వెళ్లి ఆ వ్యక్తిపై ఫిర్యాదు చేసాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## మదనపల్లెలో భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

**మదనపల్లె పెన్ పవర్:** పవిత్ర రంజాన్ పండుగను మదనపల్లెలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పట్టణ,రూరల్లోని ఈద్గాలవద్దకు సోమవారం ఉదయం7.30కే వెళ్లారు. నెల రోజులు ఉపవాస దీక్షలుచేపట్టిన ముస్లింలు, నెలవంక దర్శనంతో పవిత్ర రంజాన్ పండుగను వాడవాడలా జరుపుకుంటున్నారు. పట్టణంలోని ముస్లింలు బెంగళూరుబస్టాండ్ నుంచి, వేలాదిమంది అల్లా హుఅక్బర్ అంటూ బెంగుళూరు రోడ్డులోని నక్కలదిన్నె ఈద్గాకు చేరుకుని ఆలింగనం చేసుకుని ప్రార్థనలు చేశారు..

## విశాఖలో ఐసిసి ఛైర్మన్ పర్యటన

**విశాఖపట్నం పెన్ పవర్:** విశాఖ అంతర్జాతీయ క్రికెట్ స్టేడి యంలో ఐసీసీ ఛైర్మన్ జైషాతో కలిసి ఢిల్లీ-హైదరాబాద్ మ్యాచ్ మంత్రి లోకేశ్ వీక్షించారు. అంతకు ముందు క్రికెట్ స్టేడియానికి చేరు కున్న మంత్రి లోకేశ్, ఐసీసీ ఛైర్మన్ జైషా, బీసీసీఐ ప్రెసిడెంట్ రోజర్ బిన్నీలకు ఆంధ్ర క్రికెట్ అసోసియే షన్ ప్రెసిడెంట్ కేశినేని చిన్ని, ఇతర సభ్యులు ఘనస్వాగతం పలికారు. ఈ క్రమంలో మంత్రి లోకేశ్ను ఏసీఏ ప్రెసిడెంట్ కేశినేని చిన్ని శాలువాతో సత్కరించి మొమెంటో బహూకరిం చారు. అనంతరం రాష్ట్రంలో అంత ర్జాతీయ క్రికెట్ స్టేడియం ఏర్పాటుపై జైషాతో మంత్రి లోకేశ్ చర్చలు జరిపారు. స్టేడియం పునరుద్ధరణ, ఆధునీకరణను పురస్కరించుకుని ఐసీసీ ఛైర్మన్ జైషా, బీసీసీఐ ప్రెసిడెంట్ రోజర్ బిన్నీ, ఏసీఏ ప్రెసిడెంట్ కేశినేని చిన్నితో కలిసి మంత్రి లోకశ్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి రామ్మోహన్, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, ఎంపీ శ్రీ భరత్, మంత్రి కొండపల్లి శ్రీనివాస్, మాజీ క్రికెటర్ చాముండేశ్వరినాథ్, బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా, భారత మహిళా క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్, ఏసీఏ సెక్రటరీ సానా సతీష్, ట్రెజరర్ దండమూడి శ్రీనివాస్, ఇతర ఏసీఈ అపెక్స్ మెంబర్స్ పాల్గొన్నారు.

## తిరుమలలో తగ్గని భక్తుల రద్దీ

తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. సోమవారం అయినప్పటికీ భక్తులు అధిక సంఖ్యలో తిరుమలకు వస్తున్నారు. వరస సెలవులు రావడంతో భక్తులు అధిక సంఖ్యలో తిరుమలకు చేరుకుంటున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు తెలిపారు. ఉగాది, రంజాన్ తో పాటు వరస సెలవులతో భక్తులు శ్రీవారి దర్శనం కోసం తిరుమలలో బారులు తీరారు. తమ మొక్కులు తీర్చుకునేందుకు ఇతర రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి ఏడుకొండల వాడిని దర్శించుకుంటున్నారని టీటీడీ అధికారులు తెలిపారు. వరస సెలవులతో పాటు ఈ నెలలో పెళ్లిళ్ల సీజన్ కూడా ఉండటం కూడా తిరుమలలో భక్తులు రద్దీ పెరగడానికి ఒక కారణమని చెబుతున్నారు. అందుకే ఎక్కడ చూసినా భక్తులతో తిరుమల వీధులన్నీ కిటకిటలాడిపోతున్నాయి. తలనీలాలను సమర్పించే కేంద్రాలు కూడా రద్దీగా ఉన్నాయి. ఇక లడ్డూ కేంద్రాల వద్ద కూడా అధిక శాతం మంది భక్తులు ఉండటంతో క్యూ కౌంటర్లను పెంచాల్సి వచ్చిందని తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు తెలిపారు. అలాగే అన్నదానం సత్రం వద్ద కూడా అదే రద్దీ కొనసాగుతుంది. తిరుమలోని వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లోని 31 కంపార్ట్ మెంట్లలో భక్తులు శ్రీవారి దర్శనం కోసం వేచి ఉన్నారు. ఉచిత దర్శనం క్యూ లైన్ లోకి ఉదయం ఏడున్నర గంటలకు టోకెన్లు లేకుండా ప్రవేశించిన భక్తులకు శ్రీవారి దర్శనం పద్దెనిమిది గంటల సమయం పడుతుందని తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు తెలిపారు. టైమ్ స్లాట్ దర్శనానికి ఆరు గంటల సమయం పడుతుంది. మూడు వందల రూపాయల ప్రత్యేక దర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసిన భక్తులకు శ్రీవారి దర్శనం మూడు గంటలకు పైగానే పడుతుంది. నిన్న తిరుమల శ్రీవారిని 62,263 మంది భక్తులు దర్శించుకున్నారు. వీరిలో 25,733 మంది భక్తులు తమ తలనీలాలను సమర్పించుకున్నారు. నిన్న తిరుమల శ్రీవారి హుండీ ఆదాయం 3.65 కోట్ల రూపాయలు వచ్చిందని అధికారులు తెలిపారు.

# దువ్వాడపై చర్యలేవీ... కేడర్ లో అసంతృప్తి జ్వాలలు

**శ్రీకాకుళం, మార్చి 31, పెన్ పవర్:** ఇటీవల కాలంలో వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ వ్యవహారం మరింత ముదిరిపోయింది. ఆమధ్య ఆయన ఏదో ఊరూపేరూ లేని యూనివర్శిటీ నుంచి డాక్టరేట్ అందుకున్నారు. అది కూడా తన స్నేహితురాలు మాధురితో కలసి. ఆ తర్వాత ఉగాది పురస్కారాలు అంటూ దువ్వాడ-మాధురి స్టేజ్ మీదే దండలు మార్చుకున్నారు. తాజాగా విద్యుత్ శాఖ ఏఈపై దువ్వాడ బూతులతో విరుచుకుపడ్డారు. ఇవన్నీ చూస్తున్నా ఇంకా దువ్వాడ విషయంలో జగన్ నోరు మెదప లేదు, కనీసం పార్టీ క్రమశిక్షణ చర్యలు కూడా తీసుకోవడం లేదు. భార్యని వదిలిపెట్టి, ప్రియురాలితో పబ్లిక్ గా తిరుగుతున్న దువ్వాడ ఏపీ పెద్దల సభలో తమ పార్టీ సభ్యుడు అని చెప్పుకోడానికి కూడా వైసీపీకి పరువు తక్కువే.రాజకీయ నాయకులైనంత మాత్రాన కుటుంబ కలహాలు ఉండకూడదు అనుకోలేం. ఆ మాటకొస్తే వివాహాల విషయంలో కూడా ఎవరి వ్యక్తిగత నిర్ణయాన్ని ఇంకెవరూ తప్పుబట్టడానికి లేదు. అయితే దానికి కూడా ఓ పద్ధతుంటుంది. రెండో వివాహం చేసుకోవాలంటే మొదటి భార్యకు విడాకులు ఇవ్వాలనేది చట్టం. కానీ ఆచట్టాన్ని పక్కనపెట్టి, భార్యని వదిలిపెట్టి, ఎంచక్కా ప్రియురాలితో చెట్టాపట్టాలేసుకుని తిరుగుతున్నారు వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్. ఈమధ్య వీరి జోరు బాగా ఎక్కువైంది. మీడియా వీరిద్దర్నీ హైలైట్ చేయడంతో దువ్వాడ ఏమాత్రం వెనక్కి తగ్గడంలేదు. మాధురి జంటగా ఆయన కెమెరాలముందు ఇస్తున్న ఫోజులు వైరల్ గా మారుతున్నాయి.కూతురు వయసున్న మహిళతో దువ్వాడ సాన్నిహిత్యం ఎంతవరకు కరెక్ట్..? ఆ విషయం తెలిసినా కూడా ఆయన్ను వైసీపీ వెనకేసుకు రావడం ఇంకెంత వరకు కరెక్ట్. గతంలో పవన్ కల్యాణ్ వివాహాల గురించి తీవ్ర విమర్శలు చేసిన జగన్, దువ్వాడ కథపై మాత్రం నోరు మెదపడం లేదు. కనీసం ఆయనపై పార్టీ పరంగా క్రమశిక్షణ చర్యలు కూడా తీసుకోకపోవడం



విశేషం.దువ్వాడలో ప్రేమాయణం అనే యాంగిల్ మాత్రమే కాదు, బూతుల కోణం కూడా ఉంది. కరెంటు బిల్లు కట్టకుండా ఆపేసి, కనెక్షన్ తొలగించినందుకు ప్రభుత్వ అధికారిపై ఆయన దుర్భాషలాడిన ఆడియో ఇప్పుడు వైరల్ గా మారింది. ఈ ఆడియో బయటపడిన తర్వాత వైసీపీని జనం మరింతగా చీదరించుకుంటున్నారు. ఇలాంటి వారందర్నీ ఆ పార్టీలో జగన్ ఎందుకు ఇంకా ఎంటర్టైన్ చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు.మూడు నెలలు విద్యుత్ బిల్లులు చెల్లించని దువ్వాడ, కనెక్షన్ తీసేసినందుకు ఏఈపై బూతులతో విరుచుకుపడ్డారు. శ్రీకాకుళం జిల్లా టెక్కలి విద్యుత్ శాఖ ఏఈ మురళీమోహన్ కి ఫోన్ చేసి బూతులు తిట్టి బెదిరించారు. మురళీమోహన్ దళిత వర్గానికి చెందిన అధికారి కావడంతో ఆ సామాజిక వర్గం భగ్గుమంది. దళితులంటే అంత చులకనా అని వారు మండిపడ్డారు. కనీసం ఈ విషయంలో అయినా జగన్ స్పందించాలని, దళిత అధికారిని బూతులు తిట్టిన దువ్వాడపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.దువ్వాడ వ్యక్తిగత విషయాలను ఎవరూ పెద్దగా ప్రశ్నించకపోయినా, ఇప్పుడిలా అధికారులపై బూతుల దండకంతో విరుచుకుపడటం మాత్రం కచ్చితంగా ఖండించాల్సిన విషయమే. దువ్వాడ లాంటి నాయకుడు టీడీపీలో ఉంటే కచ్చితంగా వైసీపీ నుంచి కౌంటర్లు పడేవి, జగన్ కూడా ఏమాత్రం సందేహించకుండా విమర్శించేవారు. మరి అదే నాయకుడు వైసీపీలో ఉంటే మాత్రం ఆ పార్టీ నోరు మెదపడం లేదు.

# తమ్ముళ్లలో కొత్త ఉత్సాహం

**విజయవాడ, మార్చి 31, పెన్ పవర్**

ఆవిర్భావ దినోత్సవ వేళ.. పసుపు శ్రేణుల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది. కార్యకర్తల్లో ఒకడిని.. కార్యకర్తలకు ఒకడిని.. ఒక కార్యకర్తను అన్నట్లుగా.. చంద్రబాబు, లోకేశ్ ఇస్తున్న ధైర్యం.. ఆ ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తోంది. టీడీపీకి మూల బలం కార్యకర్తల అనడంలో ఎలాంటి అనుమానం లేదు. ఐతే అలాంటి కేడర్‌ను కాపాడుకుంటూ.. మరింత జోష్ నింపేలా టీడీపీ పెద్దలు తీసుకుంటున్న నిర్ణయాలు ఆసక్తికరంగా మారాయ్. టీడీపీది 43ఏళ్ల ప్రస్థానం.. సంక్షోభాలను అవకాశాలుగా మలచుకుని శక్తిమంతంగా మారిన ప్రాంతీయ పార్టీగా ఎదిగింది. 43ఏళ్ల ప్రస్థానంలో ఎన్నెన్నో ఆటుపోట్లు.. అయినా రాటుదేలి జాతీయ రాజకీయాల్లో కీలక శక్తిగా మారింది. జాతీయ రాజకీయాలను కూడా నడిపించే స్థాయికి ఎదిగింది. పార్టీ కోసం, నమ్మిన సిద్ధాంతం కోసం.. కష్టపడి పనిచేసే కరుడుకట్టిన కార్యకర్తలే ఈ బలానికికారణం అనడంలో ఎలాంటి అనుమానం లేదు.రాష్ట్ర విభజన తర్వాత ఏపీ పగ్గాలు అందుకున్న చంద్రబాబు.. అభివృద్ధి దిశగా మాత్రమే ఆలోచించడం మొదలుపెట్టారు. పార్టీని లైట్ తీసుకున్నారు. పార్టీ నేతలు చెప్పేది కూడా ఇదే ! దీనివల్లే గ్రౌండ్ లెవల్‌లో పార్టీ ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ఐతే ఇప్పుడు ఆ పరిస్థితి రావొద్దని.. వచ్చే పరిస్థితి కూడా తీసుకురావద్దని.. టీడీపీ పెద్దలు స్ట్రాంగ్‌గా ఫిక్స్ అయినట్లు కనిపిస్తున్నారు. మీకోసం, మీవెంటే అన్నట్లుగా కార్యకర్తల మీద చంద్రబాబు, లోకేశ్ చేస్తున్న వ్యాఖ్యలు దీనికి అద్దం పడుతున్నాయితెలుగువారు ఉన్నంతవరకూ టీడీపీ శాశ్వతంగా ఉంటుందని.. పార్టీకి మనమంతా వారసులమే కానీ పెత్తందారులం కాదంటూ చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు.. కార్యకర్తల్లో కొత్త జోష్ నింపుతున్నాయ్. పార్టీనే ప్రాణంగా బతికే పసుపు సైన్యానికి.. చంద్రబాబు పాదాభివందనం తెలిపారు. కార్యకర్తలు హుషారుగా ఉంటే.. టీడీపీకి తిరుగేలేదని.. కార్యకర్తల్లో హుషారు తగ్గినప్పుడే విపక్షం పుంజుకునే ప్రయత్నం చేస్తుందంటూ కీలక సూచనలు చేశారు. ప్రతీ కార్యకర్తకు తప్పనిసరిగా గుర్తింపు ఇస్తామని.. ఆవిర్భావ దినోత్సవం వేదికగా హామీ ఇచ్చారు. జనాల చుట్టూ తిరిగే కార్యకర్తలకు, కార్యకర్తల చుట్టూ తిరిగే నాయకులకు పార్టీ అండగా ఉంటుందని ప్రామిస్ చేశారు.చంద్రబాబు కార్యకర్తల కోసం మాట్లాడుతుంటే.. లోకేశ్ కార్యకర్తల తరఫున మాట్లాడుతున్నారనిపిస్తోంది. ఎన్ని కష్టాలు వచ్చినా ఎత్తిన జెండా దించకుండా నిల్చున్న పసుపు సైన్యానికి హ్యాట్సాఫ్ అన్న లోకేశ్.. నామినేషన్ పత్రాలు లాగేసుకుంటే తొడగొట్టి మీసం మెలేసిన అంజిరెడ్డి.. కత్తివేటు పడి రక్తం కారుతున్నా పోలింగ్ బూత్ వదలని మంజులారెడ్డి పేర్లను ప్రత్యేకంగా ప్రస్తావించారు. కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నింపే ప్రయత్నం చేశారు.కార్యకర్తల కోసం తాను బయట ఎంత పోరాడతానో.. పార్టీలోనూ అంతే పోరాడతానని లోకేష్ అన్నారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలు, నాయకులను గుర్తించడమే తన టార్గెట్ అంటూ కొత్త జోష్ ఇచ్చారు. త్వరలనే అన్ని నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తున్నామని చెప్పారు. ఇక రెడ్‌బుక్ గురించి ప్రస్తావించినప్పుడు కార్యకర్తల్లో కనిపించిన ఊపు అంతా ఇంతా కాదు. అధికారంలో ఉన్నామన్న గర్వం వద్దని.. అందరం కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు.అటు చంద్రబాబు అయినా.. ఇటు లోకేశ్ అయినా.. కార్యకర్తల్లో కొత్త జోష్ నింపే ప్రయత్నం చేశారు. నిజానికి 2014లో అధికారంలోకి వచ్చినప్పుడు.. రాష్ట్ర అభివృద్ధి మీద మాత్రమే చంద్రబాబు ఫోకస్ పెట్టినట్లు కనిపించారు. కార్యకర్తల విషయంలో లైట్ తీసుకున్నట్లు అనిపించారు. దీంతో ఐదేళ్లు తిరిగేసరికి సీన్ రివర్స్ అయింది. ఐతే ఇప్పుడు మాత్రం అలాంటి పొరపాటు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.రాష్ట్రం బాధ్యత తాను చూసుకుంటూ.. పార్టీ బాధ్యతలు లోకేశ్‌కు అప్పగించారేమో అనిపిస్తోంది పరిస్థితి చూస్తుంటే! కార్యకర్తల కోసం పార్టీతోనూ పోరాడతానంటూ లోకేశ్ మాట్లాడిన మాటలు.. దీనికి నిదర్శనంగా కనిపిస్తున్నాయ్. ఏమైనా గత అనుభవం నేర్పిన పాఠంతో.. ఇప్పుడు ఆచీతూచీ అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తున్నారు. ఇక అటు కార్యకర్తలకు ఉగాది గిఫ్ట్ కూడా టీడీపీ సిద్ధం చేసింది. ఇప్పటికే 47 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లను ప్రకటించింది. సభ్యులతో కలిపి త్వలో 705 నామినేటెడ్ పదవులు భర్తీ చేయబోతోంది. ఇలా కనిపెడుతున్నాం.. కాపాడుకుంటాం.. గుర్తిస్తాం.. గుండెల్లో పెట్టుకుంటాం అన్నట్లుగా కార్యకర్తలకు టీడీపీ పెద్దలు సందేశాలు పంపిస్తున్నట్లు అనిపిస్తుందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయ్.

# జగన్ వైపే... అందరి చూపు
# కనీసం సపోర్ట్ చేయని కేడర్

**విజయవాడ, మార్చి 31, పెన్ పవర్**

వైసీపీలో అంతర్గత ప్రజాస్వామ్యం మాత్రమే కాదు.. ఐక్యత కూడా కరువేనా అంటే ఔననే సమాధానమే వస్తోంది..కారణమేంటని చూస్తే అందరి చూపు జగన్ వేపే.. ఒక కాకికి దెబ్బ తగిలితే వంద కాకులు వచ్చి మూగుతాయ్. అవి మూగ జీవాలైనా ఐకమత్యంలో టాప్ ప్లేస్ లో నిలుస్తాయి. అలాంటి కాకి ఫార్ములా మన పార్టీ లో లేదు ఏం చేద్దాం.. ప్చ్.. అంటూ తెగ ఫీలవుతున్నారట.. ఫ్యాను పార్టీ లీడర్లు.చిన్నా చితకా.. సాదా సీదా.. చోటా మోటా లీడర్ల ఆవేదన అయితే పర్లేదనుకోవచ్చు. కానీ, పార్టీలో ఒక వెలుగు వెలిగి ప్రస్తుతం.. కేసులు, అరెస్టులు, జైళ్ల పాలై సతమతమవుతున్న వారు.. తీవ్ర నిరాశా నిస్పృహలు వ్యక్తం చేస్తున్నారట. అధికారంలో ఉన్నపుడు కాదు లేనప్పుడు.. అందరం ఒక్కటే అన్న ఐక్యతారాగం ఆలపించాలి. కానీ ఇక్కడ జరుగుతున్నదేంటి? నాపేరు బికారీ నా దారి ఎడారీ అన్న ఆరున్నొక్క రాగాలు ఆలపించాల్సి వస్తోందని వీరు వాపోతున్నారట.అధికారంలో ఉన్నపుడు.. తెగ హగ్గులూ షేక్ హ్యాండ్లు ఇచ్చుకున్న ఈ లీడర్లు.. ఇప్పుడు ఎడమొహం పెడమొహం పెట్టుకోవడం మాత్రమే కాదు.. ఒకరికొకరు అసలు గుర్తు పట్టనట్టే వ్యవహరిస్తున్నారట. అప్పట్లో ఒళ్లంతా నోరు చేసుకుని.. ప్రతిదానికీ రియాక్టయిన కొడాలి వంటి వారు కూడా.. ఇప్పుడు పిన్ డ్రాప్ సైలెన్స్ మెయిన్ టైన్ చేస్తున్నారట. ఊద్యోగం ఊడింది. ఉన్నా లేనట్టే ఉందాం అన్న ధోరణిలోకి జారుకుంటున్నారటఎంత మాత్రం కంట్రోల్లో లేదట. ఇలా నోరున్నోళ్లు కూడా భయపడి.. మౌన ముద్రలోకి వెళ్తుంటే.. ఇక సాదాసీదా లీడర్ల పరిస్థితి ఏమిటన్న ప్రశ్న వినిపిస్తోందట. అది నీతో అవినీతో. కష్టమో నష్టమో.. మన వాళ్లకంటూ ఒక దెబ్బ తగిలితే.. దాన్ని ఖచ్చితంగా ఖండించాలి. అలా జరిగి ఉండదన్న కామెంట్లు చేయాలి. కానీ గతంలో క్లోజ్ గా మూవ్ అయిన వారు కూడా ఇప్పుడు అంటీ ముట్టనట్టు వ్యవరిస్తున్నారట.ప్రస్తుతం అందరిలోకీ.. విడదల రజనీ వ్యవహారమైతే అత్యంత దారుణంగానే ఉందట. ఎంత మాత్రం ఆశాజనకంగా లేదట. అది ఆమె స్వయంకృతాపరాధమే కావచ్చు. కానీ ఒకే పార్టీలో ఉన్నాం. ఆ మాత్రం ఒకరికొకరం కోపరేట్ చేసుకోకుంటే ఎలా? ఇలాగేనా పార్టీలో బిహేవ్ చేసేదంటూ.. ఏకంగా ఆమె అనుచరులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారట. కొందరైతే.. విజయసాయిరెడ్డి ఇందుకేగా పార్టీ పదవులు, సభ్యత్వం వదిలి వెళ్లిపోయిందంటూ.. ఆయన ఉదంతాన్ని ఉదహరిస్తున్నారట.ఏంటీ ఒంటరి పోరాటాలు.. మాకు మేము పోరాడుకోడానికేనా పార్టీలో చేరిందంటూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారట. మరలాంటప్పుడు మేం పార్టీలో ఉంటే ఏంటి లేకుంటే, ఏంటి? అని వీరు తీవ్ర ఆగ్రహం వెళ్లగక్కుతున్నారటమొన్న కాకాని వ్యవహారంలో కూడా ఇలాగే జరిగిందనీ చెప్పుకొస్తున్నారట. మాజీ మంత్రిపై ఎఫ్ఐఆర్ నమోదైతే.. జిల్లాలో ఒక్క నాయకుడు కూడా రియాక్ట్ కాలేదు. పార్టీలో ఒకరిపట్ల మరొకరికి ఎంత సఖ్యత ఉందో దీన్నిబట్టీ చెప్పొచ్చంటున్నారట.ఇది ఒక విడదల రజనీ, కాకాని గోవర్ధన రెడ్డి వంటి ఒకరిద్దరి వ్యవహారం కాదనీ.. బోరుగడ్డ అనిల్ కావచ్చు, నందిగం సురేష్ కావచ్చు.. పార్టీ కోసం అంతగా గొంతు చించుకుని పని చేసిన వారికి మిగిలిందేంటి? అరెస్టులు, కేసులు, జైలు పాలు కావడం తప్ప? అంటూ తీవ్ర ఆవేదనా పూరిత స్వరంతో తమ ఆక్రోశమంతా వెళ్లగక్కుతున్నారట.వంశీ అరెస్టు సమయంలో జగన్ జైలుకు రాలేదా? మరింకేం కావాలంటూ కొందరు వీరిని ప్రశ్నిస్తుంటే.. ఇక్కడే తమకు కాలుతుందోని అంటున్నారట. ఆయనొక్కరు వస్తే సరిపోతుందా? ఒకరి పట్ల మరొకరికి కేరింగ్ ఏదీ? అన్న కోణంలో తీవ్ర నిరాశగా వీరు ఎదురు ప్రశ్నిస్తున్నారటజగన్ తన పార్టీ లీడర్లలో ఒకరి మధ్య మరొకరికి యూనిటీ ఉండేలా.. పార్టీని తయారు చేయలేదని ఎలాంటి భయం బెరుకూ లేకుండానే ఓపెన్ స్టేట్మెంట్లు ఇస్తున్నారట. అంతర్గత ప్రజాస్వామ్యం అసలే లేదని బాధ పడుతున్నారట. పార్టీని తీర్చి దిద్దిన విధానంలోనే లోపముందని మాట్లాడుకుంటున్నారట.ఒక వేళ ఎవరైనా యాక్టివ్ లీడర్లు.. పార్టీకి ఏదైనా మేలు చేయాలని ముందుకేస్తే.. వీరిపై క్రమశిక్షణ ఉల్లంఘన చర్యలు చేపడతారన్న భయంతో నిమ్మకుండి పోతున్నారట. దీంతో తమకు ఎందుకొచ్చిన గొడవలెమ్మని చోద్యం చూస్తుండిపోతున్నారట. ఇదంతా అధినేత జగన్ పార్టీని రన్ చేసే పద్ధతిలోని అతి ప్రధాన లోపమనీ.. తాము ఏమీ చేయలేమని వీరిలో వీరు భావిస్తున్నారట.మరి దీనికి పరిష్కారమేంటని అధిష్టానానికి దగ్గరగా ఉన్నవారు వీరిని ప్రశ్నిస్తున్నారట. అధినేత జగన్ జనంలోకి వెళ్లడం కాదు.. ముందు తమతో విస్తృతంగా భేటీ అయ్యి.. మా మనోగతం ఏంటో అడిగి తెలుసుకోవాలని వీరు చెప్పుకొస్తున్నారట. జగన్ మీడియా ముందు ఒకటీ అరా కామెంట్ల ద్వారా కార్యకర్తలను సంతృప్తి పరచలేరనీ వీరు ఖరాకండిగా చెప్పేస్తున్నారట. సింగిల్ లైన్ కామెంట్లతో తమలో ఒక భరోసా రాదనీ వీరు కుండబద్ధలు కొడుతున్నారట. ఎప్పుడైతే అధినేత నుంచి ఒక ఇన్ స్పిరేషన్ దొరుకుతుందో.. ఆటోమేటిగ్గా.. ఒకరిలో మరొకరికి యూనిటీ పెరుగుతుందని వీరు అధినేతకే ఎదురు పాఠాలు చెబుతున్నారట.మొన్నటికి మొన్న విజయసాయిరెడ్డి చేసిన మెయిన్ కంప్లయింట్ ఇదేనని వీరు ఉదహరిస్తున్నారట. జగన్ చుట్టూ ఒక కోటరీ ఏర్పడిందనీ.. దీంతో సామాన్య కార్యకర్త నుంచి విడుదల రజనీ వంటి నేతల వరకూ కూడా వీరు అడ్డుగోడల్లా నిలుస్తున్నారనీ.. దీంతో పార్టీలో అనైక్యత నానాటికీ పెరిగిపోతుందని వీరు అంటున్నారట. దీంతో ఎవరికి వారే- ఎమునా తీరే అన్న చందంగా తయారైందనీ కామెంట్ చేస్తున్నారట. జగన్ కూడా మమ అనిపించేస్తూ.. నెట్టుకొస్తున్నారనీ.. ఈ మూడు ముక్కలాటతో తమలో యూనిటీ వచ్చే పరిస్థితే లేదని వీరు తెగేసి చెబుతున్నారట.గతంలో టీడీపీ లీడర్లు అరెస్టయినపుడు.. కేసులు ఎదుర్కున్నపుడు.. ఆ పార్టీలోని ఎందరో లీడర్లు ముందుకొచ్చేవారు. దర్నాలు, నిరసనలు నిర్వహించేవారు. వైసీపీకి ఎదురు తిరిగి అందరూ కలసి ఏకతాటిపై నిలిచేవారు. ఫలితంగా పార్టీ బలం ఎపాటిదో అప్పట్లో అందరికీ తెలిసేది. అంతే కాదు పార్టీలో, ఐక్యత ఎంత మేరకు ఉందో స్పష్టమయ్యేది కావాలంటే గతం తరచి చూసుకోమంటున్నారట.ప్రస్తుతం వైసీపీలో విడుదల రజనీ, కాకాని గోవర్ధన్ రెడ్డి, వల్లభనేని వంశీ విషయంలో.. వారికి వారు చేసుకుంటున్న ఒంటరి పోరాటం తప్పించి.. తమ వెంట పార్టీ ఉందన్న భరోసా ఎంత మాత్రం కనిపించడం లేదని వాపోతున్నారట. మరిప్పుడేం చేయాలి? అంటే అందరి చూపు అధినేత జగన్ వైపే మళ్లుతోందట. మరి చూడాలి అధినేత జగన్.. దేవుడు, ప్రజలే నా బలం అని మాత్రమే కాకుండా.. నాయకులు, కార్యకర్తలే నా సైన్యమన్న ధోరణిలోకి ఎప్పుడస్తే అప్పుడే పార్టీ తిరిగి పూర్వవైభం సాధిస్తుందన్న కామెంట్లు చేస్తున్నారట. జగనన్నకొకసారి బలగం సినిమా చూపించాలి. కాకి ఫార్ములా తెలియచేయాలన్న సెటైర్లు విసురుతున్నారట.

# సీఎస్‌కేను దాటేసిన ఆర్‌సీబీ

**ఇన్‌స్టాలో అత్యధిక ఫాలోవర్లు కలిగిన ఫ్రాంచైజీగా బెంగళూరు**

**మొత్తంగా 17.8 మిలియన్ల ఫాలోవర్లతో అగ్రస్థానం**

**సీఎస్‌కేకు 17.7 మిలియన్ల ఫాలోవర్లు**

**16.2 మిలియన్ల ఫాలోవర్లతో మూడోస్థానంలో ముంబయి**





**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో బడా ఫ్రాంచైజీలైన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ), చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) ఫ్యాన్ ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ రెండు జట్లకు ఉన్నంత డై హార్డ్ ఫ్యాన్స్ మరే ఇతర టీమ్‌లకు లేరంటే అతిశయోక్తి కాదు. ఈ రెండు జట్లు ఎక్కడ ఆడినా స్టేడియాలు అభిమానులతో నిండిపోవాల్సిందే. అటు సోషల్ మీడియాలోనూ ఆర్‌సీబీ, సీఎస్‌కేకు అదే స్థాయి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. అయితే, ఇప్పటివరకు ఇన్‌స్టాగ్రామ్‌లో అత్యధిక ఫాలోవర్లు కలిగిన చెన్నైను తాజాగా బెంగళూరు అధిగమించింది. మొత్తంగా 17.8 మిలియన్ల మంది ఫాలోవర్లతో తొలి స్థానానికి ఎగబాకింది. ఇప్పటివరకు సీఎస్‌కే 17.7 మిలియన్ల ఫాలోవర్లతో మొదటి స్థానంలో ఉండేది. ఇప్పుడు రెండో స్థానానికి పడిపోయింది. అటు ముంబయి ఇండియన్స్ (ఎంఐ) 16.2 మిలియన్ల ఫాలోవర్లతో మూడోస్థానంలో కొనసాగుతోంది.

కాగా, సీఎస్‌కే, ఎంఐ చెరో ఐదు సార్లు ఐపీఎల్ టైటిల్ గెలవగా ఆర్‌సీబీ ఇప్పటివరకు ఒక్క ట్రోఫీ కూడా గెలవలేదు. అయినా ఫాలోయింగ్‌లో మాత్రం అదరగొడుతోంది. బెంగళూరు 2009, 2011, 2016 సీజన్లలో ఫైనల్ వరకు వెళ్లి టైటిల్ చేజార్చుకుంది. అయితే, ఈ సీజన్‌లో ఆరంభం నుంచే ఆర్‌సీబీ అదరగొడుతోంది. ఈసారి ఆడిన రెండు మ్యాచ్‌లలోనూ విజయాలతో ప్రస్తుతం పాయింట్ల పట్టికలో టాప్‌లో ఉంది.

# రెండు గంటల పాటు చెన్నై ఇన్నింగ్స్.. పరాగ్‌కు భారీ జరిమానా!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ లో వరుసగా రెండో సారి స్లో ఓవర్ రేట్ నమోదయింది. ముంబైగా ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్య తర్వాత రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్ స్లో ఓవర్ రేట్ కు గురయ్యాడు. గౌహతి వేదికగా వేదికగా ఆదివారం (మార్చి 30) చెన్నై సూపర్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్ లో స్లో ఓవర్ రేట్ కారణంగా పరాగ్ కు రూ.12 లక్షల రూపాయల ఫైన్ వేశారు. దీంతో ఐపీఎల్ 2025 సీజన్ లో స్లో ఓవర్ రేట్ కారణంగా జరిమానా ఎదుర్కొన్న రెండో కెప్టెన్ గా నిలిచాడు. ఛేజింగ్ చేస్తున్నప్పుడు చెన్నై సూపర్ ఇన్నింగ్స్ రెండు గంటల పాటు సాగింది. ఫీల్డింగ్ లో మార్పులు చేయడానికి పరాగ్ ఎక్కువగా సమయం తీసుకున్నాడు. దీంతో 90 నిమిషాల్లో ముగియాల్సిన ఇన్నింగ్స్ 120 నిమిషాలు పట్టింది. ఈ సీజన్ లో స్లో ఓవర్ రేట్ కారణంగా కెప్టెన్లకు జరిమానా విధించబడదు. అయితే కెప్టెన్లకు డీమెరిట్ పాయింట్లు ఇస్తారు. ఇవి మూడు సంవత్సరాల పాటు కొనసాగుతాయి. ఈ నిషేధం తీవ్రమైన సందర్భాల్లో మాత్రమే జరుగుతుంది. ఈ మ్యాచ్ లో ఈ మ్యాచ్ లో 37 పరుగులు చేసి బ్యాటింగ్ లో రాణించిన పరాగ్.. ఫీల్డింగ్ లోనూ కళ్ళు చెదిరే క్యాచ్ అందుకొని మ్యాచ్ స్వరూపాన్నే మార్చేశాడు. ఐపీఎల్ లో పరాగ్ కెప్టెన్ గా తొలి విజయాన్ని అందుకున్నాడు. ఆదివారం (మార్చి 30) గౌహతి వేదికగా చెన్నై సూపర్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్ లో రాజస్థాన్ రాయల్స్ 6 పరుగుల తేడాతో విజయాన్ని సాధించింది. సంజు శాంసన్ స్థానంలో కెప్టెన్సీ చేస్తున్న అతను తొలి రెండు మ్యాచ్ ల్లో ఓటమి తర్వాత ఎట్టకేలకు విజయాన్ని అందుకున్నాడు.ప్రస్తుతం రాజస్థాన్ స్టాండింగ్ కెప్టెన్ గా ఉంటున్న పరాగ్.. తన తదుపరి మ్యాచ్ లో ఈ బాధ్యతల నుంచి తప్పుకోనున్నాడు. శనివారం (ఏప్రిల్ 5) పంజాబ్ కింగ్స్ తో జరగబోయే మ్యాచ్ కు సంజు శాంసన్ కెప్టెన్ గా కొనసాగనున్నాడు.

# ధోనీ 10 ఓవర్లపాటు బ్యాటింగ్ చేయలేడు.. అందుకే 9వ స్థానంలో బ్యాటింగ్




**హైదరాబాద్ పెన్ పవర్:** చెన్నై సూపర్ కింగ్స్ మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ఒకప్పటిలా అభిమానులను అలరించలేకపోతున్నాడు. చివరి వరకు క్రీజ్ లో ఉన్నప్పటికీ జట్టును గెలిపించలేకపోతున్నాడు. గతంలో ధోనీ చివరి వరకు క్రీజ్ లో ఉంటే విజయం ఖాయం. అయితే ఇప్పుడు పరిస్థితులు మారాయి. మహేంద్రుడు మునుపటిలా బ్యాటింగ్ చేయలేకపోతున్నాడు. డెత్ ఓవర్స్ లో డాట్ బాల్స్ ఆడడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది. దానికి తోడు ధోనీ బ్యాటింగ్ ఆర్డర్ లో ఎందుకు లోయర్ ఆర్డర్ లో వస్తున్నాడనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. కెప్టెన్ కూల్ పై చెన్నై సూపర్ కింగ్స్ హెడ్ కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ క్లారిటీ ఇచ్చాడు. ఆదివారం (మార్చి 30) గౌహతి వేదికగా రాజస్థాన్ రాయల్స్ తరపున చెన్నై సూపర్ కింగ్స్ 6 పరుగుల తేడాతో ఓడిపోయింది. ఈ మ్యాచ్ తర్వాత ధోనీ గురించి హెడ్ కోచ్ ఫ్లెమింగ్ మాట్లాడాడు. ధోనీ ఎందుకు బ్యాటింగ్ ఆర్డర్ లో 9వ స్థానంలో వచ్చాడనే దానిపై వివరణ ఇచ్చాడు. " ధోనీ 10 ఓవర్ల పాటు ఫుల్ స్టిక్ తో బ్యాటింగ్ చేయలేడు. మోకాలి గాయం అతన్ని ఇబ్బంది పెడుతుంది. ధోనీ ప్రస్తుతం బాగానే ఉన్నాడు. ఒకప్పటిలా అతని మోకాలు సహకరించడం లేదు. మ్యాచ్ పరిస్థితులను బట్టి అతను బ్యాటింగ్ కు వస్తాడు. జట్టు స్థితిని అంచనా వేసి తన బ్యాటింగ్ ఆర్డర్ ను మార్చుకుంటాడు". అని ఫ్లెమింగ్ అన్నాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్ లో ధోనీ 9వ స్థానంలో బ్యాటింగ్ కు రావడం ఆశ్చర్యానికి గురి చేసింది. ధోనీ కొంచెం ముందుగా బ్యాటింగ్ ఆర్డర్ లో వచ్చి ఉంటే ఫలితం వేరేలా ఉండేదని చాలా మంది అభిప్రాయపడ్డారు. ఈ మ్యాచ్ లో అశ్విన్ కంటే వెనక బ్యాటింగ్ వచ్చిన ధోనీ 16 బంతుల్లో 30 పరుగులు చేశాడు. ఇక రాజస్థాన్ రాయల్స్ తో జరిగిన మ్యాచ్ లో 7 వ స్థానంలోనే బ్యాటింగ్ కు వచ్చాడు. 25 బంతుల్లో 52 పరుగులు చేయాల్సిన దశలో బ్యాటింగ్ కు వచ్చిన మహేంద్రుడు.. 11 బంతుల్లో 16 పరుగులు చేసి చివరి ఓవర్లో ఔటయ్యాడు. ధోనీ ఔట్ కావడంతో చెన్నై సూపర్ కింగ్స్ ఓటమి ఖరారైంది.



పూజా హెగ్డే ఇన్‌స్టాగ్రామ్‌లో సొగసైన ఫ్యాషన్‌లో మెరిసింది

# ఇక నితిన్ 'తమ్ముడు'.. ఏం చేస్తాడో?



స్టార్ హీరో నితిన్ వరుసగా చేసిన ప్రయోగాలు ఫలించకపోవడంతో బాక్సాఫీస్ వద్ద కాస్త వెనకబడినట్టు కనిపిస్తున్నారు. నితిన్ కెరీర్ లో ఫ్లాప్స్ కొత్తేమి కాదు. ఒక దశలో కెరీర్ ముగిసింది అనుకున్న టైమ్ లో ఒక్కసారిగా బౌన్స్ బ్యాక్ అయిన సందర్భాలు ఉన్నాయి. కానీ ఈ రోజుల్లో పరిస్థితులు కాస్త భిన్నంగా ఉన్నాయి. ఆడియెన్స్ రెగ్యులర్ సినిమాలను పెద్దగా ఇష్టపడడం లేదనే సంకేతం నితిన్ ఇంకా ఎక్కించుకోలేదా అనే కామెంట్స్ కూడా వస్తున్నాయి.లేటెస్ట్ గా విడుదలైన 'రాబిన్ హుడ్' చిత్రం మంచి ప్రమోషన్, స్టార్లు గెస్ట్‌లా రావడం, యూత్ కంటెంట్ అన్నీ ఉన్నప్పటికీ థియేటర్లలో అసలైన ఎఫెక్ట్ చూపించలేకపోయింది. డైరెక్టర్ వెంకీ కుడుముల నుంచి మళ్ళీ హిట్ వస్తుందనుకున్న ప్రేక్షకుల్లోనూ అసంతృప్తి ఎక్కువగా కనిపిస్తోంది. దీంతో నితిన్ తదుపరి ప్రాజెక్ట్‌పై ఫోకస్ మళ్లింది. ఇప్పుడు ఆయన చేస్తున్న 'తమ్ముడు' సినిమా అంచనాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారుతోంది.ఈ చిత్రాన్ని స్టార్ నిర్మాత దిల్ రాజు భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ఫ్యామిలీ ఎమోషన్స్, యాక్షన్, కమర్షియల్ ఎలిమెంట్స్‌తో ఈ సినిమా ప్రేక్షకులని విభిన్నంగా ఆకట్టుకునేలా వస్తుందన్న బజ్ ఇండస్ట్రీలో గట్టిగా వినిపిస్తోంది. గతంలో 'వకీల్ సాబ్'తో మంచి టాక్ తెచ్చుకున్న వేణు శ్రీరామ్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. తమ్ముడు చిత్రంలో నితిన్, సీనియర్ నటి లయ అక్క పాత్రల్లో కనిపించనున్నారు.ఇది పూర్తిగా ఫ్యామిలీ ఎమోషన్‌తో నడిచే కథ అని తెలుస్తోంది. ఇందులో కాంతార ఫేమ్ సప్తమి గౌడ హీరోయిన్‌గా నటిస్తుండగా, ఓ కీలక యాక్షన్ ఎపిసోడ్ కోసం రెండు కోట్ల రూపాయల బడ్జెట్ వేశారన్న వార్తలు కూడా హాట్ టాపిక్ అయ్యాయి. ఇదిలా ఉంటే, ఇప్పుడంతా ఈ సినిమా విడుదలపై దృష్టి పెట్టింది. ఇన్‌సైడ్ టాక్ ప్రకారం, దర్శకుడు వేణు శ్రీరామ్ మేజర్ పార్ట్ షూటింగ్ కంప్లీట్ చేసి చివరి దశ పనులలో బిజీగా ఉన్నట్టు సమాచారం.ముందుగా వేసవి రిలీజ్ ప్లాన్ చేసిన ఈ సినిమా, తాజాగా మే 9వ తేదీ కోసం మేకర్స్ చూస్తున్నట్టు ఫిల్మ్ నగర్ టాక్. అదే రోజున విడుదల కావాల్సిన హరిహర వీరమల్లు వాయిదా పడే అవకాశం ఉండటంతో తమ్ముడుని ఆ డేట్‌కి మార్చే యోచనలో ఉన్నట్టు చెబుతున్నారు. మరొకవైపు, బాక్సాఫీస్ వద్ద నితిన్ తిరిగి ఫామ్‌లోకి రావడానికి ఇదే బాగా వర్క్ అవుతుందన్న నమ్మకం ఉంది.గతంలో వచ్చిన ఫ్లాపుల వలన మార్కెట్‌లో డామేజ్ తలెత్తినప్పటికీ, తమ్ముడు కంటెంట్ బలంగా ఉంటే తిరిగి గేమ్‌లోకి రావచ్చు. ట్రైలర్‌కి రెస్పాన్స్ బాగుంటే, అంచనాలు మళ్లీ పెరిగే ఛాన్సుంది. దిల్ రాజు కూడా ఈ సినిమాపై పూర్తి నమ్మకంతో ఉన్నట్టు సమాచారం. మొత్తానికి నితిన్ కోసం 'తమ్ముడు' ఓ కీలక మలుపు కావొచ్చని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఒకవేళ మే 9న ఈ సినిమా వచ్చి హిట్ అయితే, అది మిగతా ప్రాజెక్టులపై కూడా ప్రభావం చూపించవచ్చు. దర్శకుడు వేణు శ్రీరామ్ కూడా హిట్ కోసం ఎదురుచూస్తుండటంతో, ఈ సినిమా నుంచి మంచి ఫలితం రాకపోతే అతనికి కూడా కష్టమే. మరి తమ్ముడు సెంటిమెంట్ ఎంతవరకు కలిసొస్తుందో చూడాలి.



స్పుటమైన వైట్ లుక్‌లో శ్రీలీల

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com